RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 04 సెప్టెంబర్ 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:84

# గౌలి గూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రోను పూర్తి చేస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో చంచల్‌గూడ – సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ సభ

హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు.

చంచల్‌గూడ – సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్? ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గత ప్రభుత్వం కేవలం కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుంది

బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క పైసా ఖర్చు చేయలేదు కానీ ప్రజా ప్రభుత్వం నిధులు ఇచ్చి బ్రిడ్జిని పూర్తి చేసింది

నేను గతంలోనే చెప్పాను.. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని

ఇక్కడ ప్రతీ గల్లీ నాకు తెలుసు..

అసదుద్దీన్ అడిగిన ప్రతీ అభివృద్ధి పనులను మంజూరు చేయాలని ఈ వేదికగా అధికారులను ఆదేశిస్తున్నా..

ఎమ్మెల్యే బలాల కళాశాల అభివృద్ధి కోసం 20 కోట్లు అడిగారు.. 25 కోట్లు మంజూరు చేస్తున్నా

నేను నిధులు మంజూరు చేస్తా.. కానీ ఏడాదిన్నరలో అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదే

విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది

ఆపరేషన్ సింధూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ హిందుస్థాన్ కు మద్దతుగా నిలిచి దేశభక్తి చాటుకున్నారు

రాజకీయ సిద్ధాంతాలు వేరు కావచ్చు.. దేశ భక్తి విషయంలో అందరం ఒక్కటే

మీరు కేబుల్ బ్రిడ్జి చూడాలంటే దుర్గం చెరువుకు వెళ్లాల్సి వస్తుంది

అందుకే మేం మీరాలం చెరువులో 3 కి.మీ మేర కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం

వచ్చే ఎన్నికల్లోగా గౌలి గూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రోను పూర్తి చేస్తాం వచ్చే ఎన్నికల్లో మెట్రోలో వచ్చి మిమ్మల్ని ఓట్లు అడుగుతాం

హైదరాబాద్ లో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం

హిందూ, ముస్లిం కలిసి నడిస్తేనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది

ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామంటే బీజేపీ, బీఆరెస్ నేతలు అడ్డుకోవాలని చూస్తున్నారు

మూసీని అభివృద్ధి చేసి నైట్ ఎకానమీని ప్రోత్సహిస్తాం

ఇక్కడి పేద ముస్లింలకు ఉపాధి కల్పించేలా చూస్తాం

నాగోల్ నుంచి ఎల్బీ నగర్ చంద్రాయణ గుట్ట, రాజేంద్రనగర్, శంషాబాద్ వరకు మెట్రోను విస్తరించబోతున్నాం

నగరాన్ని అన్ని రకాలుగా మేం అభివృద్ధి చేయాలనుకుంటుంటే.. బీజేపీ, బీఆరెస్ అడుగడుగునా అడ్డుకుంటున్నాయి

ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత అందిస్తున్నాం

రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం

ఎన్నికలప్పుడే రాజకీయాలు... ఎన్నికలు ముగిసాక అభివృద్ధి ఒక్కటే లక్ష్యం.

మనందరం కలిసికట్టుగా ఈ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం





## జగన్, మధు లను సత్కరించిన జె ఏ సి నాయకులు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 3 సమాచార, పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా జగన్ మరియు జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన మధు లను తెలంగాణ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (జె ఏ సి ) అధ్యక్షులు కేసరి వెంకటేశ్వర్ రావు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ.శ్రీనివాస్, గౌరవ సలహాదారులు కే. ఏ. విజయరాజు లు సన్మానించిశుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్ తో పాటు పలువురు ఎంపీలు కూడా ఉన్నారు.

## అధిష్ఠానం నిర్ణయం ప్రకారమే మంత్రి పదవి నుంచి తొలగించినట్లు వెల్లడి

### ప్రణాళికా సంఘం చైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగించారన్న మల్లు రవి

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ వ్యవహారంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పందించారు. పార్టీ నిర్దేశించిన లక్ష్మణ రేఖను దాటితే ఎంతటి వారిపై అయినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిల విషయంలో ఏఐసీసీ నుంచి తుది నిర్ణయం వెలువడిందని, అధిష్ఠానం ఆదేశాల మేరకే సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించినట్లు వెల్లడించారు.కొండా సురేఖ, చిన్నారెడ్డిలకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా ఆరా తీసి అధిష్ఠానానికి నివేదిక సమర్పించినట్లు మల్లు రవి తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. చిన్నారెడ్డిని సైతం తెలంగాణ ప్రణాళికా సంఘం చైర్మన్ పదవి నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు.

## 1000 రోజుల ప్రజాపాలన.. గాంధీ భవన్‌లో అంబరాన్నంటిన సంబరాలు..

వార్తా 2 లో

ప్రజాబలం

04 సెప్టెంబర్ 2026 శుక్రవారం

# జెన్ జీ నిజంగా అన్ ఫిట్టా....

సమాజంలో ఉద్యోగం, వ్యాపారం చేయడం ఎంత ముఖ్యమో.. మనుషులతో సంబంధాలు నెలకొల్పడం అంతే ముఖ్యం. మనుషుల మధ్య కమ్యూనికేషన్ ఉంటేనే కెరీర్లో ఎదగడం లేదా వ్యాపారంలో రాణించడం జరుగుతుంది. అయితే కొన్ని నివేదికల ప్రకారం ప్రస్తుతం ఉన్న జెన్ జీ గా పిలిచే యువతలో కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా తక్కువగా ఉన్నాయని.. దీంతో ఇది వీరికి అడ్డంకిగా మారుతుందని ప్రముఖ సంస్థ లింక్డ్ ఇన్ తెలిపింది. దీంతో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. ఈ నివేదిక గురించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..ప్రముఖ కమ్యూనికేషన్స్ సంస్థ లింక్డ్ ఇన్ తెలిపిన వివరాల ప్రకారం భారతదేశంలో సుమారు 83 శాతం మంది జెన్ జడ్ యువత నెట్వర్కింగ్ చేయడంలో వెనుకబడి ఉన్నట్లు తెలిపింది. నెట్వర్కింగ్ అంటే చాలామంది కేవలం ఉద్యోగం కోసం ఇతరులను పరిచయం చేసుకోవడమే అని అనుకుంటున్నారు. కానీ వారి జీవిత విశేషాలను ఇతరులతో పంచుకోవడం.. కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం .. కెరీర్ కు సంబంధించిన విషయాలను అడగడం.. ఇతరులకు చెప్పడం వంటివి ఉంటాయి.అయితే ఈ విషయాలను ఇతరులతో పంచుకోవడంలో ఇప్పుడున్న యువతలో మొహమాటం ఎక్కువగా ఉన్నట్లు లింక్డ్ ఇన్ సంస్థ తెలిపింది. దీంతో యువత ఇతరులు ఏమనుకుంటారో నన్న భయం ఎక్కువగా కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కెరీర్ ప్రారంభ విషయంలో యువత సీనియర్లను ఏదైనా విషయాలను అడగాలంటే చాలా భయపడిపోతున్నారు. అంతేకాకుండా తాము ఏదైనా మాట్లాడితే తిరస్కరిస్తారేమోనని.. తమ ఆలోచన ఇతరికి నచ్చదేమోనన్న మొహమాటంతో ఉన్నట్లు తెలుపుతున్నారు.లింక్డ్ ఇన్ తెలిపిన మరో విషయం ఏమిటంటే.. యువతలో 79 శాతం తమ కెరీర్ నెట్వర్క్ ప్రాముఖ్యత గుర్తిస్తున్నప్పటికీ.. 52 శాతం మందికి అసలు నెట్వర్కింగ్ ను ఎలా ప్రారంభించాలో తెలియడం లేదని తెలిపింది. ఇందులో భాగంగా ఇతరులతో ఎలా మాట్లాడాలి? మొదటి మెసేజ్ ఎలా పంపాలి? తమ గురించి ఎలా పరిచయం చేసుకోవాలి? అనే విషయాలను ఇతరులతో పంచుకోవడం లేదు.అయితే కొందరు నిపుణులు తెలుపుతున్న ప్రకారం నెట్వర్కింగ్ అంటే ఒకేరోజు వందల మందిని పరిచయం చేసుకోవడం కాదు.. ముందుగా తమ రంగానికి సంబంధించి ఒకరితో పరిచయం ఏర్పడి ఆ తర్వాత నెట్వర్క్ పెంచుకొని అవసరం ఉంటుందని తెలుపుతున్నారు. తమ ప్రొఫెషనల్ స్పైస్ ఇతరులను ప్రశ్నలు అడగడం.. కొత్త పరిచయాలు చేసుకోవడం వల్ల సమాజంలో అవగాహన కలుగుతుందని అంటున్నారు. అయితే నేరుగా ఇతరులతో మాట్లాడే ఇష్టం లేకపోతే సోషల్ మీడియా ఫ్లాట్ఫారం ద్వారా కూడా పరిచయం చేసుకోవచ్చని తెలుపుతున్నారు.యువతలో నెట్వర్కింగ్ సమస్త ఉంటే భారీగా అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని లింకుడ్ ఇన్ సంస్థ తెలుపుతుంది. కొన్నిసార్లు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే కాకుండా మనకు తెలిసిన వ్యక్తుల ద్వారా కూడా అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని.. ఈ నేపథ్యంలో పరిచయాలు ఎంతో ముఖ్యమని అంటున్నారు. అంతేకాకుండా తమకు ఉన్న నైపుణ్యాలను ఇతరులకు తెలపాలంటే నెట్వర్కింగ్ ఎంతో అవసరమని చెబుతున్నారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ అండ్ ఎంప్లాయర్స్ ఇతర మానవ వనరుల సర్వేల్లోని తాజా గణాంకాలు కొత్త గ్రాడ్యుయేట్ల పనితీరుపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఔంఅఇ అంటే నేషనల్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ అండ్ ఎంప్లాయర్స్ అని చెప్పాలి. ఇది అమెరికాలోని ఒక ప్రముఖ ప్రొఫెషనల్ లాభాపేక్షలేని సంస్థ, ఇది ఉన్నత విద్య మరియు కార్పొరేట్ ప్రపంచం మధ్య ఒక వంతెనలా పనిచేస్తుంది. 71.2 శాతం కంపెనీలు కొత్త గ్రాడ్యుయేట్లు ఉద్యోగానికి కేవలం కొంతమేరకు సిద్ధంగా ఉన్నారని గుర్తించాయి. కేవలం 21.6% కంపెనీలు జెన్ జీలను జాబ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారని భావించాయి. 7.2% ఎంప్లాయర్లు వారు అసలు సిద్ధంగానే లేరని అభిప్రాయపడ్డారు.: ఇటీవల నియమితులైన కొత్త గ్రాడ్యుయేట్ల ఆన్-జాబ్ పనితీరు అత్యంత సంతృప్తికరంగా లేదు అని 75 శాతం కంపెనీలు అంగీకరించాయి. 800 మందికి పైగా ఊఖీ అధికారులపై జరిగిన మరో సర్వేలో 37 శాతం అధికారులు, కొత్త గ్రాడ్యుయేట్‌కు ఉద్యోగం ఇవ్వడం కంటే రోబోట్ లేదా ౦ఎ టెక్నాలజీతో పని చేసుకోవడం మంచిదని చెప్పారు.కరోనా వ్యాప్తి సమయంలో సంవత్సరాల పాటు స్కూల్స్, కాలేజీలు మూసేశారు. ఈ సమయంలో అధిక స్క్రీన్ టైమ్, మనుషుల నుంచి దూరం పాటించడం, వర్క్ ఫ్రం హోమ్ లేదా ఆన్‌లైన్ క్లాసుల వాతావరణం కొనసాగింది. దాంతో యువతలో ముఖాముఖి సంభాషణ, పరస్పర సమన్వయం లేకపోవడంతో, వీరిలో ఆఫీస్ నార్మ్స్ లో భారీ లోపం కనిపిస్తోంది.కొత్త విద్యార్థులు కమ్యూనికేట్ చేయడంలో, నిజ జీవిత సమస్యలను ఎదుర్కొనడంలో గత తరాల కంటే చాలా వెనుకబడుతున్నారని న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన సైకాలజీ ప్రొఫెసర్ టెస్సా వెస్ట్ అన్నారు. ఇప్పుడు ఈ లోపాలను సరిచేసి, వారిని ప్రవర్తనా నైపుణ్యాలు మెరుగుపరిచే బాధ్యత విద్యాసంస్థలపై పడింది.ఈ పెరుగుతున్న స్కిల్స్ గ్యాప్‌ను తగ్గించి, యువతను వర్క్ ప్లేస్‌కు అనుగుణంగా మార్చేందుకు నిపుణులు అనేక ముఖ్య సూచనలు చేశారు ప్రొఫెసర్ టెస్సా వెస్ట్ ప్రకారం, టెక్నికల్ స్కిల్స్ సులభంగా నేర్పించవచ్చు. కానీ మాట్లాడటం, చర్చించడం, అభిప్రాయ భేదాలను తెలపడం, టీమ్‌తో కలిసి పనిచేయడం నేర్చుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల విద్యాసంస్థలు సాఫ్ట్ స్కిల్స్‌పై ఫోకస్ చేయక తప్పదు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా ప్రొఫెసర్ పీటర్ కాపెల్లీ మాట్లాడుతూ.. ఈ సమస్యకు కేవలం కాలేజీలు, విద్యా సంస్థలనే బాధ్యులుగా చేయడం సరికాదు. కంపెనీలు కూడా ఎంట్రీ లెవల్ ఉద్యోగుల శిక్షణ, మెంటార్‌షిప్‌పై ఫోకస్ చేయడం లేదు. 2000ల తర్వాత నుంచి కొత్త ఉద్యోగులకు ఇచ్చే శిక్షణ గంటలు నిరంతరం తగ్గుతూ వస్తున్నాయని తెలిపారు.

# 1000 రోజుల ప్రజాపాలన.. గాంధీ భవన్‌లో అంబరాన్నంటిన సంబరాలు..

## మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్.. టపాసులు, బ్యాండ్ బాజాలతో కాంగ్రెస్ శ్రేణుల సందడి..

## రైతు రుణమాఫీ నుంచి ఇందిరమ్మ ఇండ్ల వరకు.. ప్రజా సంక్షేమమే రేవంత్ సర్కార్‌కు శ్రీరామరక్ష..



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, సెప్టెంబర్ 3:రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నాంపల్లి గాంధీ భవన్‌లో గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీపీసీసీ తెలంగాణ మత్స్య సహకార సంస్థ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు (వీహెచ్) ముఖ్య అతిథిగా హాజరై మెట్టు సాయికుమార్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాలుస్తూ, బ్యాండ్ బాజాల మేళతాళాలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకుని ప్రజాపాలన విజయాన్ని ఆనందంగా సెలబ్రేట్ చేసుకున్నారు.

ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలు, రైతులు, మహిళలు, యువత జీవితాల్లో సానుకూల మార్పును తీసుకొస్తున్నాయని మెట్టు సాయికుమార్ అన్నారు. పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ చేరేలా కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.

“ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలే బలం” అని పేర్కొన్న ఆయన.. ప్రజా సంక్షేమాన్ని మరింత విస్తరించడంతో పాటు తెలంగాణ అభివృద్ధిని వేగవంతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వానికి ప్రజలు, పార్టీ శ్రేణులు అండగా నిలవాలని కోరారు.

1000 రోజుల ప్రజాపాలనను ప్రజల విజయంగా అభివర్ణించిన మెట్టు సాయికుమార్.. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధం కండి

## అన్ని శాఖలు ముందస్తు సమాచారంతో సిద్ధంగా ఉండాలి

## ప్రతి శాఖలో సమావేశాల కోసం నోడల్ అధికారిని నియమించుకోవాలి: సీఎస్ సంజయ్ జాజు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, సెప్టెంబర్ 3: ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగే ప్రశ్నలకు తగిన సమాధానాలను త్వరితగతిన అందించేందుకు అన్ని శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అసెంబ్లీ సమేశాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ గౌరవ సభ్యులు ప్రస్తావించే అంశాలపై సంబంధిత శాఖలు తగిన సమాచారంతో సిద్ధంగా ఉండాలని, ప్రతి శాఖ తరపున అసెంబ్లీలో ఒక నోడల్ అధికారిని నియమించి, ప్రశ్నలకు సమాధానాల తయారీ, సమాచార సేకరణ, సమన్వయం తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించారు. ఉన్నతాది.కారులు, విభాగాధిపతులు అవసరమైన సమాచారంతో ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, శాసనసభలో ఏదైనా ప్రశ్నకు సంబంధించి అదనపు సమాచారం అవసరమైన సందర్భంలో వెంటనే సంబంధిత శాఖల నుంచి వివరాలను సేకరించి, నిర్ణీత సమయంలో సమాధానం అందించే విధంగా సమన్వయ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రశ్నోత్తరాలకు సంబంధించిన సమాచారాన్నిఅసెంబ్లీ అధికారులకు వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, బిఎండి ఎక్కా, వాణి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఎవరూ తట్టుకోలేరు’.. కొండా మురళి ఘాటు వ్యాఖ్యలు!

## కొండా సురేఖ బర్తరఫ్‌పై మురళి స్పందన
## ఎక్స్‌లో ఘాటు వ్యాఖ్యలు చేసిన సీనియర్ నేత
## రాజకీయ కుట్రలపై పరోక్ష హెచ్చరికలు
## పదవులు లేకపోయినా గౌరవం ఉంటుందన్న మురళి
## వెనక్కి తగ్గేది లేదని స్పష్టమైన సంకేతాలు



కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన నేపథ్యంలో ఆమె భర్త, సీనియర్ నేత కొండా మురళి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. సురేఖ బర్తరఫ్ తర్వాత తొలిసారి స్పందించిన ఆయన.. ఎక్స్ వేదికగా భావోద్వేగంతో పాటు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

“ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఇక్కడ ఎవరూ తట్టుకోరు” అంటూ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. తాము ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు రేపు ఇంకెవరికి ఎదురవుతాయో అంటూ ఆయన పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.

పదవులు ఉన్నా లేకపోయినా తమ గౌరవం తమకు ఎప్పుడూ ఉంటుందని కొండా మురళి పేర్కొన్నారు. ప్రతి విషయానికీ వెంటనే స్పందించకపోవచ్చని.. కానీ జరుగుతున్న ప్రతి పరిణామాన్ని లోతుగా గమనిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

తమపై అన్ని దరిద్రాలు ఒక్కటై కుట్రపూరితంగా రాజకీయ దాడులు చేశాయని మురళి ఆరోపించారు. అయితే తాము దేనికీ భయపడబోమని చెప్పారు. ఎంతటి కష్టాలు ఎదురైనా దృఢంగా నిలబడి తట్టుకుంటామని.. మొండిగా ఎదురువెళ్తామని పేర్కొన్నారు.

కొండా సురేఖ మంత్రి పదవి కోల్పోయిన వెంటనే కొండా మురళి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. తమపై జరిగిన రాజకీయ కుట్రలను తిప్పికొడతామన్న సంకేతాలను ఆయన తన పోస్టు ద్వారా ఇచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కొండా దంపతుల తదుపరి రాజకీయ అడుగులపై ఆసక్తి నెలకొంది.

మరోవైపు మధ్యాహ్నం సురేఖ బర్తరఫ్ వార్తలు బయటకు రాగానే మురళి తన నివాసం వద్ద తనదైన శైలిలో రియాక్షన్ ఇచ్చారు. బయటకు వచ్చి విలేకరులను చూస్తూ మీసం మేలేశారు. తాము ఏమాత్రం చింతించడం లేదన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. ఎవరూ అధైర్యపడొద్దని.. భరోసాతో ఉండాలని పరోక్షంగా కార్యకర్తలకు సూచించారు.

# ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

## మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ఏటూరు నాగారం** గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలను ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి, అల్పాహారానికి ముందు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని, వారితో కలిసి అల్పాహారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, వసతిగృహ జీవితం విద్యార్థుల్లో ఐక్యత, పరస్పర సహకారం, కలిసిమెలిసి ఉండే తత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. భయం, బిడియాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడుతుందన్నారు. తోటి విద్యార్థినులు అనారోగ్యానికి గురైనా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా పరస్పరం ధైర్యం చెప్పుకుంటూ అండగా నిలవాలని సూచించారు.

మారుమూల అటవీ గ్రామాలు, గూడాలు, తండాల నుంచి వచ్చిన విద్యార్థినులు తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు తెలియజేయాలన్నారు. సెలవుల్లో గ్రామాలకు వెళ్లినప్పుడు పాఠ్యాంశాల్లో నేర్చుకున్న విషయాలను స్థానిక పరిస్థితులతో అన్వయించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తూ మూఢనమ్మకాలను తొలగించేందుకు కృషి చేయాలన్నారు. తమ చదువు గ్రామానికి ఉపయోగపడేలా విద్యార్థినులు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.

చరవాణిని చదువుకు ఉపయోగపడే విషయాలను తెలుసుకోవడానికి, సాధారణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వినియోగించుకోవాలన్నారు. పుస్తకాన్ని మంచి మిత్రునిగా భావించి, ఎక్కడికి వెళ్లినా వెంట ఉంచుకోవాలని, ప్రయాణంలోనూ తీరిక సమయాల్లోనూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు.

తల్లిదండ్రులు పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలనే ఆశతో వసతిగృహాల్లో చేర్పిస్తున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చేలా చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలన్నారు. తాను కూడా నాలుగో తరగతి నుంచి ములుగులోని బాలికల వసతిగృహంలోనే చదువుకున్నానని గుర్తుచేశారు. విద్యార్థి దశలో ఎదురయ్యే ఆకర్షణలకు లోనుకాకుండా లక్ష్య సాధనకు కృషి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచించారు.

వసతిగృహంలో ఎవరికైనా జ్వరం లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ప్రిన్సిపాల్, వార్డెన్ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులను నేరుగా ఇళ్లకు పంపించకుండా, తల్లిదండ్రులకు సమాచారం అందించి, వారి సమన్వయంతో ఆసుపత్రిలో అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు వైద్య సేవలు ఎక్కడ పొందాలో మార్గనిర్దేశం చేయాలని, విద్యార్థినులు పూర్తిగా కోలుకునే వరకు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

అనంతరం హెచ్ఎంటిసి స్థలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించనున్న ఐటిడిఏ భవనానికి కేటాయించిన స్థలాన్ని మంత్రి అనసూయ సీతక్క, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, కళాశాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### అటవీ ఉత్పత్తులతో స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెంపొందించాలి

### :: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ఏటూరు నాగారం** గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ట్రెజరీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ, జూట్ బ్యాగుల తయారీ యూనిట్లను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళలు సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకుల అనుసంధానంతో వడ్డీ లేని రుణాలు అందిస్తూ స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. మహిళలు కుట్టు నైపుణ్యాలను నేర్చుకొని సొంతంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం పొందడంతోపాటు మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు.

మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు రూ.10 లక్షలతో ఆధునిక యంత్రాలను సమకూర్చినట్లు తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన, ఆదివాసీ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాలకు ఉపయోగపడే వస్తువులను తయారు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు.

ములుగు నియోజకవర్గంలో ప్రైవేటు సంస్థల సహకారంతో సుమారు 2,000 మందికి శిక్షణ అందించినట్లు మంత్రి తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు మహిళా సంఘాలు, గ్రామీణాభివృద్ధి శాఖ, ఐటీడీఏ ద్వారా కుట్టు యంత్రాలు అందించే అంశంపై కృషి చేస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా నియోజకవర్గానికి 1,000 కుట్టు యంత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ పూర్తిచేసిన వారి జాబితాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గిరిజన మహిళలకు ఐటీడీఏ ద్వారా ఉచితంగా కుట్టు యంత్రాలు అందించేందుకు ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు.

శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు తమ ఇళ్ల వద్దనే కుట్టు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థులతోపాటు అంగన్‌వాడీ పిల్లల ఏకరూప దుస్తుల కుట్టు పనులను మహిళలకు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందిస్తామన్నారు. ఏకరూప దుస్తుల కుట్టు చార్జీలను పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇటువంటి శిక్షణ, తయారీ కేంద్రాలను మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

అటవీ ప్రాంతాల్లో లభించే ఇప్పపువ్వు, తేనె, విస్తరాకుల తయారీకి ఉపయోగపడే ఆకులతో ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పపువ్వుతో లడ్డూల తయారీ వంటి కార్యక్రమాలు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. గోనెపల్లిలో తేనె ఉత్పత్తికి సంబంధించిన శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక వనరులతో సొంత గ్రామాల్లోనే వ్యాపారాలు నిర్వహించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భోజనాలకు విస్తరాకులను వినియోగించాలని మంత్రి సూచించారు. మేడారం జాతర సందర్భంగా మంత్రులు, సిబ్బంది, పోలీసులతోపాటు వేలాది మందికి భోజనాలు అందించేందుకు కామారం నుంచి సేకరించిన ఆకులను ఉపయోగించినట్లు గుర్తుచేశారు. ఆకులు లభించే చెట్లను, తేనె ఉత్పత్తికి దోహదపడే అటవీ వనరులను సంరక్షించుకోవాలని సూచించారు.

జిల్లాలో ఏయే ప్రాంతాల్లో ఎటువంటి అటవీ ఉత్పత్తులు లభిస్తున్నాయి, వాటితో ఎలాంటి వస్తువులు తయారు చేయవచ్చనే అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఇద్దరు లేదా ముగ్గురు యువతకు అధ్యయన బాధ్యతలు అప్పగించి, స్థానిక వనరుల ఆధారంగా ఉపాధి అవకాశాలను గుర్తించాలని సూచించారు. మహిళలకు నైపుణ్య శిక్షణ అందిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు.

అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి అనసూయ సీతక్క పదిమంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను, ఏటూరు నాగారం మండల పరిధిలోని 1,219 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తొలిసారిగా ఎంపిక చేసిన 11 ఉత్తమ పాఠశాలలకు సంబంధించిన అవార్డులను ఆయా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇన్‌చార్జి ఏపీఓ ప్రతాప్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ జనార్ధన్, ఆత్మ కమిటీ చైర్పర్సన్ రఘు , డివిజన్ చైర్పర్సన్ రవీందర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నా

## బీఆర్ఎస్ బాకీ కార్డుకు కాంగ్రెస్ కౌంటర్

### తెలంగాణకు బాకీ పడింది కల్వకుంట్ల కుటుంబమే

### 500 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన.. కేసీఆర్ రాజీనామాకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్





**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, సెప్టెంబర్ 3:** బీఆర్ఎస్ పార్టీ 'బాకీ కార్డు' పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. గురువారం వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుమారు 500 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆది శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం భారీ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. తెలంగాణకు బాకీ పడింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. 2014లో రాష్ట్ర అప్పు సుమారు రూ.75 వేల కోట్లు ఉండగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలన అనంతరం అప్పుల భారం భారీగా పెరిగిందని విమర్శించారు.

కేసీఆర్ పదవులకు రాజీనామా చేయాలి ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతున్నారని విమర్శించారు. బాధ్యతలు నిర్వర్తించలేని కేసీఆర్ ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, ఫోర్త్ సిటీ వంటి ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ఇది ఫామ్‌హౌస్ పాలన కాదు.. ప్రజా పాలన" అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు గత, ప్రస్తుత ప్రభుత్వాల పాలనలోని తేడాలను వివరించేందుకే భారీ ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## అమెరికాలో నిజామాబాద్ యువకుడు మృతి

నిజామాబాద్ అమెరికాలో నిజామాబాద్ యువకుడు మృతి చెందాడు. గత నెల 25న అమెరికాలోని ఫ్లోరిడాలో రాహుల్ ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం జరిగింది. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి విగతజీవిగా తిరిగిరావడంపై తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రాహుల్ అంత్యక్రియలు స్వగ్రామం గుపన్పల్లిలో పూర్తి చేసారు.

## కదిరిలో బీజేపీ ఫ్లెక్సీలు చించేసిన టీడీపీ నేతలు

కదిరి లో బీజేపీ కార్యకర్తలు పెట్టిన ఫ్లెక్సీలను టీడీపీ నేతలు చించేంసారు. బీజేపీ అనుబంధ సంఘాల జాతీయ కోఆర్డినేటర్ గా విష్ణు వర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 5వ తేదీన కదిరిలో భారీ ర్యాలీకి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్లతో కూడిన విష్ణువర్ధన్ రెడ్డి ఫ్లెక్సీలను టీడీపీ నేతలు చించేశారని బీజేపీ నేతల ఆరోపణ. టీడీపీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ వర్గీయులపై బీజేపీ నేతల అనుమానం . సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలిస్తే టీడీపీ నేతల బండారం బయటపడుతుందిని అంటున్నారు. కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

### కరిపే శంకర్ వంజరి

### వెంకట్ రెడ్డి నగర్ - రామంతపూర్- హబ్సిగూడ



సీఎం రేవంత్‌రెడ్డిగారి పిలుపుతో మందమూళ్ళ పరమేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిరసన ప్రదర్శనలు, బైక్ ర్యాలీ లో పాల్గొన్న మాజీ ఎన్ఎస్ యుఐ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మరియు ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ కరిపే పవన్ కుమార్ వంజరి.

కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శాసనసభకు రాకుండా, ప్రజల సమస్యలపై మాట్లాడకుండా ఎప్పుడూ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారన్నారు.



అయినప్పటికీ కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదాలో జీతభత్యాల కోసం రూ. 1.24 కోట్లు, భద్రత, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఇతర వసతుల కోసం మరో రూ. 21 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు అవుతుందన్నారు.

కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ వ్యాప్తంగా అన్ని కాలనీల్లో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న కోఆర్డినేటర్ ఆగి రెడ్డి గారు, డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజిరెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, మధు రెడ్డి, మనోజ్, రమేష్, సతీష్, చిన్న, మల్లేష్, శీను, యాదాయ, పరమేష్, నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కర్రె గుట్టలో పేలిన ఐ ఈ డి పేలి గిరిజనుడు మృతి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 వెంకటాపురం** ములుగు జిల్లాలోని వెంకటాపురం ముగురు మండలం లోని ఏదుల్లా చెరువు కాలనీలోని గిరిజన కులానికి చెందిన మడకం నాగేశ్వరరావు 50 సంవత్సరాలు నిన్న రాత్రి ఐ ఈ డి పేలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది తన వెంట వెళ్ళిన వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఏటూరు నాగారం సామాజిక వైద్యశాలకు మృతి దేహా న్ని తరలించినట్లు తెలిపారు

కొంతమంది కలిసి వెదురు బొంగుల కోసం కర్రే గుట్టలోకి వెళ్లి వెదురు తీసుకుని వచ్చే క్రమంలో ఐ ఈ డి పేలిందని చెప్తున్నారు వీరు వెదురు బొంగులు పెళ్లార లేకపోతే జంతువుల వేటకు వెళ్లారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పోలీసులలో మొదలైన భయం కర్రెగుట్టలలో మావోయిస్టులు ఏర్పాటు చేసిన ఐ ఈ డి లు ఇంకా ఏమైనా ఉన్నాయా అనే కోణంలో ఆలోచిస్తున్నారుదీనితో ఆ గ్రామం అంతా విషాదఛాయలు అలుముకున్నాయి

## పొరపాటు జరిగి ఉంటే క్షమించాలి

హైదరాబాద్ పుట్టినరోజు నాడు ఎస్ఎంఎస్ పంపి సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. కూకట్ పల్లి దేవినగర్ ప్రాంతంలో కొత్తగూడెం పట్టణానికి చెందిన ములుగురి రమేష్(40) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి, భార్య రాధికతో కలిసి నివసిస్తున్నాడు. భార్య రాధిక జన్మదిన వేడుకల అనంతరం అందరూ కలిసి ట్యాంక్ బండ్ కు వెళ్లాలని నిర్ణయించుకోగా, తాను రాలేనని చెప్పి ఇంట్లో ఉండిపోయాడు. రాధిక తన అక్క, తమ్ముడితో కలిసి ట్యాంక్ బండ్ కు వెళ్లగా, "పొరపాటు జరిగి ఉంటే సారీ.. గుడ్ బై " అంటూ రాధిక ఫోన్కు రమేష్ మెసెజ్ పంపించాడు. ఆందోళనతో ఇంటికి వెళ్లి చూడగా, అప్పటికే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న రమేష్ ను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది భార్య రాధిక.

## జూన్ నాటికి పోలవరం ప్రారంభం....

ఏలూరు, సెప్టెంబర్ 3 ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అప్డేట్ వచ్చింది. తొలి దశ కింద కేంద్ర ప్రభుత్వం అందించే నిధులు 41.15 మీటర్ల నీటి నిల్వ మట్టానికే పరిమితమైనప్పటికీ, సివిల్ పనులు మాత్రం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం అయిన 45.72 మీటర్ల వరకు కొనసాగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. వైసీపీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి ఈ వివరాలను లిఖితపూర్వకంగా వెల్లడించారుపోలవరం ప్రాజెక్టు తొలి దశ పనులను 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన సభకు తెలిపారు. ఎంపీ మిథున్ రెడ్డి పోలవరం ఫేజ్-1 నిధుల ఆమోదం, ఇప్పటివరకు విడుదల చేసిన గ్రాంట్లు, 2027 నాటికి నీటి నిల్వ లక్ష్యం, కాలువల నెట్‌వర్క్ పై కేంద్రాన్ని ప్రశ్నలు అడిగారు. వాటితోపాటు విద్యుత్ కేంద్రం, సహాయ పునరావాస బకాయిల వివరాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పిస్తున్న తాజా ప్రాజెక్టు నివేదికలు, యుటిలైజేషన్ సర్టిఫికెట్ల పురోగతిపై కేంద్ర మంత్రి సమాధానాలు ఇచ్చారు.కేంద్ర మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, 41.15 మీటర్ల ఎలివేషన్ లెవెల్ వరకు నీటిని నిల్వ చేసే పోలవరం ఫేజ్ 1 పనులకు 2023 నాటి ధరల అంచనాల ప్రకారం రూ. 30,436.95 కోట్ల నిధులు అందించడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ఆమోదించిన మొత్తం బడ్జెట్‌లో ఇంకా కేంద్రం నుంచి రాష్ట్రానికి చెల్లించాల్సిన బాకీ గ్రాంట్ రూ. 12,157.53 కోట్లుగా ఉంది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 5,512.40 కోట్లు, గత ఆర్థిక సంవత్సరం 2025-26 లో రూ. 2,810.22 కోట్లను ప్రాజెక్ట్ పనుల కోసం విడుదల చేసింది.ప్రస్తుతం 41.15 మీటర్ల వరకు నీటిని నిల్వ చేసే క్రమంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం సజావుగా సాగుతోందని కేంద్ర మంత్రి వివరించారు. గ్యాప్-1, గ్యాప్-2లలో ప్రధాన డ్యామ్ నిర్మాణంతో పాటు భూసేకరణ, సహాయ పునరావాస పనులు మొత్తం 2027 జూన్‌కల్లా పూర్తి చేస్తామని వెల్లడించారు. అయితే కేంద్ర గ్రాంట్ 41.15 మీటర్ల వరకు ఉండే ఫేజ్-1 పరిధిలోని సివిల్ పనులు, 45.72 మీటర్ల వరకు భూసేకరణ, పునరావాస కార్యక్రమాలు, కాలువల నిర్మాణానికే వర్తిస్తుందని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణ వ్యయాన్ని మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఏపీ ప్రభుత్వం అవసరమైన టెక్నికల్ డాక్యుమెంట్లు, యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సకాలంలో సమర్పిస్తోందని ఆయన తెలిపారు.

## సజ్జల టార్గెట్ గా విజయసాయి పాలిటిక్స్

విజయవాడ, సెప్టెంబర్ 3 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, కొత్త రాజకీయ పార్టీ స్థాపించే దిశగా అడుగులు వేస్తున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి విడుదల చేసిన రెండు పేజీల ఓపెన్ లెటర్ ఆ పార్టీలో పెద్ద తుఫానునే సృష్టించింది. కేవలం ఆత్మరక్షణ కోసం మాత్రమే కాకుండా, ఏకంగా వైఎస్సార్‌సీపీ మునిగిపోతున్న నౌకగా మారడానికి ప్రధాన కారకుడు సజ్జల రామకృష్ణారెడ్డి అనబడే ఓ శక్తివంతమైన కోటరీనేనని ఆయన నేరుగా నిందించడం సంచలనం రేపింది. కొత్త పార్టీ ఆవిర్భావానికి ముందే సాయిరెడ్డి విసిరిన ఈ సవాలు, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ చదరంగంలో సజ్జల పాత్రపై ఉన్న ఆరోపణలను ఒక్కసారిగా క్యాడర్ ముందుకు తీసుకొచ్చింది.గడిచిన కొన్నేళ్ల పరిణామాలను పరిశీలిస్తే, వైఎస్సార్‌సీపీ సాధించిన 2019 ఘనవిజయం తర్వాతి కాలంలో పార్టీలో సజ్జల ప్రభావం అమాంతం పెరిగిపోయిందనేది రాజకీయ వర్గాల్లో బహిరంగ రహస్యమే. అయితే ఆశ్చర్యకరంగా సజ్జల చేతికి తాడేపల్లి పవర్ సెంటర్ వచ్చినప్పటి నుంచే జగన్‌కు వరుస ఎదురుదెబ్బలు తగలడం మొదలయ్యాయి. 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమై ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోవడం, ఢిల్లీ స్థాయిలో పార్టీకి సంబంధాలు తెగిపోవడం, కీలకమైన నంబర్-2 నాయకులంతా పక్కకు తప్పుకోవడం, చివరకు వైఎస్ కుటుంబంలోనే చీలిక వచ్చి షర్మిల, విజయమ్మలు దూరమవ్వడం వంటివన్నీ సజ్జల పర్యవేక్షణ కాలంలోనే జరిగాయి. సాయిరెడ్డి లేఖ సజ్జలపై విసిరిన విమర్శ మాత్రమే కాదు. అది జగన్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేరు, కోటరీ చేతిలో బందీ అయ్యారు అన్న సత్యాన్ని పార్టీ కేడర్‌కు నమ్మించేలా వేసిన పక్కా పొలిటికల్ స్కెచ్ 2024 దారుణ ఓటమి తర్వాత కూడా తాడేపల్లి గడప దాటి అసలు నిజాలు జగన్‌కు చేరకపోవడానికి సజ్జల వ్యవహారశైలే కారణమని గ్రామ స్థాయి నాయకుల వరకు తీవ్ర ఆక్రోశంతో ఉన్నారు. సాయిరెడ్డి బహిరంగంగా లేఖ రాయడం ద్వారా, ఆ నిరాశలో ఉన్న కేడర్ మొత్తాన్ని తన వైపు తిప్పుకోవడానికి లేదా వారిలోని అసమ్మతిని బయటకు తేవడానికి బలమైన పునాది వేశారు.జగన్ నమ్మకస్థుడిగా 15 నెలలు జైలు జీవితం గడిపిన సాయిరెడ్డి వంటి నేతను సైతం అవమానించి పంపేశారని చూపించడం ద్వారా, పార్టీ కోసం కష్టపడిన వారిని కాపాడుకోలేక కోటరీని మోసే నాయకుడు " అనే ముద్ర జగన్‌పై పడేలా చేశారు. ఇది భవిష్యత్తులో మిగిలిన ద్వితీయ శ్రేణి నేతలు కూడా పార్టీ మారడానికి మానసిక ధైర్యాన్ని ఇస్తుంది. విజయసాయిరెడ్డి లేఖతో ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తాడేపల్లి వర్గాలు రక్షణ ధోరణిలోకి వెళ్లక తప్పడం లేదు. సజ్జలను సమర్థించుకుంటే సొంత పార్టీ శ్రేణులే తిరగబడే పరిస్థితి, ఆయనను పక్కన పెడితే తప్పు ఒప్పుకున్నట్లు అయ్యే పరిస్థితి జగన్‌కు ఎదురైందివిజయసాయిరెడ్డి సృష్టించిన ఈ రాజకీయ అలజడి కేవలం సజ్జల వర్సెస్ సాయిరెడ్డి యుద్ధం మాత్రమే కాదు. వైఎస్సార్‌సీపీ ఎంత త్వరగా తన తప్పులను సరిదిద్దుకోకపోతే అంత వేగంగా ఖాళీ అవుతుందనే హెచ్చరిక. ఢిల్లీ పెద్దలతో సంబంధాలు లేక, రాష్ట్రంలో ప్రజా క్షేత్రంలో నిలబడలేక, కుటుంబం అండ కోల్పోయి, ఇప్పుడు అంతర్గత కోటరీ రాజకీయాల్లో మునిగిపోతున్న వైఎస్సార్‌సీపీ నుంచి క్యాడర్ పక్కకు జరగడానికి సాయిరెడ్డి వేసిన ఈ టైమ్ బాంబ్ ' ప్రధాన కారణం కానుంది. ఈ లేఖ ద్వారా విజయసాయిరెడ్డి జగన్‌ను సజ్జల నుంచి వేరుచేసే ప్రయత్నం చేయలేదు. సజ్జలను నమ్ముకున్న జగన్‌కు పార్టీలో భవిష్యత్తు లేదనే సంకేతాన్ని క్యాడర్‌కు బలంగా పంపించారు. ఈ అగ్గి రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీలో ఎలాంటి రాజీనామాలు లేదా గ్రూపు జగడాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.

## ఆలయాలకు మహర్దశ...

తిరుపతి, సెప్టెంబర్ 3 ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ, దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణంపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆలయాల నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాలు త్వరలోనే ఖరాలు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఆధ్యాత్మికతను మరింత ప్రోత్సహించేలాకార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. ఆలయాల నిర్మాణం, ఆధ్వర్యంలో ధార్మిక, విద్య, వైద్య సేవలపై క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు.ఆంధ్రప్రదేశ్ లో 28 జిల్లాల్లో 161 నియోజకవర్గాల నుంచి 4,192 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సీఎంకు వివరించారు. 967 ఆలయాల నిర్మాణం పూర్తయిందని 3 కేటగిరీలుగా నిర్మించేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, మత్స్యకార ప్రాంతాలు, బలహీన వర్గాల కాలనీలతో పాటు సాధారణ ప్రాంతాల్లోనూ ఆలయాలు నిర్మిస్తున్నట్టు వెల్లడించారు.శ్రీవాణి ట్రస్టు ద్వారా వచ్చే నిధులను కూడా ఆలయాల నిర్మాణానికి వినియోగించాలని, శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకోవాలని, భక్తుల భాగస్వామ్యాన్ని కూడా పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ్యులు, భక్తులు, శ్రీవారి సేవకులతో ఎగ్జిక్యూటివ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలన్నారు. మారిషస్ వంటి దేశాలు స్వామివారి ఆలయాలు నిర్మించాలని కోరుకుంటున్నాయి..భవిష్యత్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మారేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారుకొత్త నిర్మించే ఆలయాల్లో విగ్రహాల ఏర్పాటు, అర్చకుల శిక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 1000 పాత ఆలయాలను పునరుద్ధరించాలని, శివాలయాలు, శక్తి పీఠాల అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలన్నారు. అన్ని ఆలయాలకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేయాలన్నారు.దేవాదాయశాఖ పరిధిలో ఉన్న 28 వేల ఆలయాలు, నిర్వహిస్తున్న 65 ఆలయాలతో పాటు కొత్తగా నిర్మించే 5 వేల ఆలయాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక అవసరం అన్నారు.నిర్వహిస్తున్న అన్నదానం, శ్రీవారి సేవకుల సేవలు, ఆలయాల నిర్మాణం వంటి కార్యక్రమాలను హిందూ ధర్మ ప్రచారంతో అనుసంధానిస్తూ మరింత విస్తృతం చేయాలన్నారు ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం కార్యక్రమం గొప్ప సేవా కార్యక్రమంగా మారిందని చెప్పారు. ప్రాణదానం ట్రస్టు ను టీటీడీ వైద్య సేవలకు బెస్ట్ మోడల్ గా తయారు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. నిపుణులైన వైద్యుల సేవల్ని కూడా వినియోగించుకోవాలన్నారు.ఉన్న అన్ని ఆస్పత్రుల సేవల్ని అనుసంధానించాలని.. కేన్సర్ , కంటి వైద్యం సహా తిరుపతిలోని ఆయుర్వేద వైద్య సేవల్ని కూడా విస్తృతం చేయాలన్నారు. వైద్యులను శ్రీవారి సేవకులుగా మార్చి వైద్య సేవలతో పాటు బోధన కార్యక్రమాల్లోని సేవల్ని వినియోగించుకోవాలన్నారు. పరిధిలోని 33 విద్యా సంస్థల వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు సూచించారు. విద్య, వైద్యం, సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతిలోని శ్రీవారి ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు చంద్రబాబు.తిరుమలతో పాటు తిరుపతిని కూడా సంపూర్ణ దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఆధ్యాత్మికత, పవిత్రత ప్రతిబింబించేలా ప్రత్యేక ఎకోసిస్టమ్ రూపొందించాలని ,నిపుణులైన భక్తుల భాగస్వామ్యంతో సేవలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరేలా చూడాలన్నారు.

## సాక్షిలో కనిపించని వైఎస్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 వైసీపీ ఏపీలో అధికారంలో ఉన్నప్పుడు.. అంతకుముందు ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి సొంతంగా పార్టీ పెట్టినప్పుడు.. ఇలా అనేక సందర్భాలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రజల మదిలో మహానేతగా చిత్రీకరించేవారు. వైయస్ జయంతిని.. వర్ధంతిని అదేదో పండగలాగా జరిపేవారు.వైఎస్ వల్లే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు వ్యవసాయం చేస్తున్నారని.. అన్నం తింటున్నారని.. ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారని.. విమానాలు ఎక్కుతున్నారని.. ఇలా రకరకాలుగా సాక్షి ప్రచారం చేసేది. జగన్ కూడా మైక్ అందుకుంటే చాలు రాజశేఖర్ రెడ్డి మహానుభావుడు.. మార్తాండ తేజుడు అనే లెవెల్ లో స్పీచ్ లు దంచేవాడు. అంతేకాదు.. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఏపీ ప్రభుత్వంలో అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకానికి వైఎస్ పేరు పెట్టారు. వైయస్ ఒక మహా ఋషి అని.. వైయస్ ఏపీ రాష్ట్రంలో ఒక ధ్రువతార అని ప్రచారం చేసేవారు.వైయస్ జయంతి కార్యక్రమాలను.. వైయస్ వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేవారు. సాక్షిలో పేజీలకు పేజీలు యాడ్స్ కుమ్మేసేవారు. కానీ ఇప్పుడు.. అధికారం లేదు.. ఏపీలో ప్రతిపక్ష స్థానం లేదు. కనీసం సోదరి షర్మిల తో మెరుగైన సంబంధం లేదు. పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళు లేరు. ఆపత్కాలంలో వెంట నడిచిన వారు లేరు. మొత్తంగా జగన్ ఏకాకి. ఇలాంటి సందర్భంలో తండ్రి వర్ధంతి గురించి సొంత మీడియాలో కొంచెం కూడా రాయించలేకపోయాడు. సాక్షి పత్రికలో భూమన కరుణాకర్ రెడ్డి.. ఉండవల్లి అరుణ్ కుమార్ మినహా వైఎస్ ప్రస్తావన లేదు.నిజంగానే సాక్షి వైఎస్ ను మర్చిపోయిందా.. అప్పట్లో సాక్షి ఛానల్ లోగోలో వైయస్ ఫోటో కనిపించేది. 2024 ఎన్నికలకు ముందు సాక్షి లోగోలో వైఎస్ పేరు తొలగించారు. సాక్షి మాస్టర్ హెడ్ పక్కన మాత్రమే రాజశేఖర్ రెడ్డి ఫోటోను కొనసాగిస్తున్నారు. ఇక అప్పట్లో వైసీపీ అధికారిక లోగోలో కూడా వైఎస్ ఫోటో కనిపించేది. ఆయన ఫోటోను కూడా సైజు తగ్గించారు. జగన్ ఫోటో పరిమాణాన్ని పెంచారు. ఇంకా చెప్పాలంటే వైయస్ ఉనికిని జగనే తగ్గిస్తున్నట్టు టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. చివరికి వైయస్ వర్ధంతిని కూడా సాక్షి పేపర్లో ప్రచురించలేదు. సాక్షి ఛానల్ లో ప్రస్తావించలేదు. దీనినిబట్టి వైయస్ జగన్ తనకు అనుకూలంగా ఉన్న సమయంలో ఎలా వాడుకున్నారు.. ఇప్పుడు ఎలా పక్కన పెడుతున్నారు.. అనే విషయాన్ని గుర్తించాలని టిడిపి నేతలు అంటున్నారు. ఆస్తుల విషయంలో కన్నతల్లికి నోటీసులు ఇచ్చినవాడు.. చనిపోయిన తండ్రిని ఎలా గుర్తుంచుకుంటాడని టిడిపి నేతలు విమర్శిస్తున్నారు. మరి దీనికి వైసిపి నాయకులు ఏ విధంగా సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

# దేశవ్యాప్తంగా ఒక లక్ష ఛార్జింగ్ పాయింట్లు..

ముంబై, సెప్టెంబర్ 3, టాటా మోటార్స్ ఁ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ వంటి కంపెనీలు ఇప్పటికే చిన్న ఎలక్ట్రిక్ కార్లను విక్రయిస్తున్నాయి. అయితే, దేశంలో అతి పెద్ద కార్ల తయారీ కంపెనీ అయిన మారుతి సుజుకి మాత్రం ఈ విషయంలో ఇంకా వెనుకబడి ఉంది. అయితే.. దేశంలో తగినంత ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చిన తర్వాత చిన్న ఈవీలను తీసుకురావాలని ఈ కంపెనీ భావిస్తోంది. కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ హిసాషి టకేయుచి ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో ఇఎ ఛార్జింగ్ సదుపాయాలు సిద్ధమైన వెంటనే తమ పోర్ట్‌ఫోలియోలో చిన్న ఎలక్ట్రిక్ కార్లను చేరుస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతం మారుతి సుజుకి నుంచి భారత్‌లో ఒకే ఒక అందుబాటులో ఉంది. అది ఈ విటారా. అయితే భవిష్యత్తులో చిన్న ఎలక్ట్రిక్ కార్లను కూడా తీసుకొచ్చే అవకాశం ఉంది. దీనికి ముందుగా దేశవ్యాప్తంగా ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని కంపెనీ నిర్ణయించింది.మారుతి సుజుకి ఇప్పటికే 13 ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లతో ఒప్పందం కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా 1,100కు పైగా నగరాల్లో 2,000కు పైగా ప్రత్యేక ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసింది. హైవేలు ఁ ఎక్స్‌ప్రెస్‌వేలపై కూడా ఛార్జింగ్ సదుపాయాలను పెంచేందుకు కంపెనీ ప్రయత్నిస్తోంది. దేశంలోని టాప్ 100 నగరాల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో ఛార్జర్లను ఏర్పాటు చేయాలని ప్రణాళిక వేసింది. ఒక్కో ఛార్జింగ్ పాయింట్ మధ్య సుమారు 5 నుంచి 10 కిలోమీటర్ల దూరం ఉండేలా నెట్‌వర్క్‌ను విస్తరించనుంది.మారుతి సుజుకి దీర్ఘకాలికంగా భారీ లక్ష్యాన్ని పెట్టుకుంది. ఈ దశాబ్దం (2030) ముగిసే నాటికి దేశవ్యాప్తంగా 1,00,000కు పైగా ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

చిన్న ఈవీలను తీసుకురావడానికి ఈ ఛార్జింగ్ నెట్‌వర్క్ విస్తరణ కీలకంగా మారనుంది. ప్రస్తుతం ఛార్జింగ్ సదుపాయాలు ప్రధాన నగరాల్లో మాత్రమే, అవి కూడా పరిమితంగా ఉన్నాయి.

చిన్న ఎలక్ట్రిక్ కార్లను సామాన్య వినియోగదారులకు చేరువ చేయాలంటే విస్తృతమైన ఛార్జింగ్ నెట్‌వర్క్ అవసరమని మారుతి భావిస్తోంది.మారుతి సుజుకి కేవలం ఇఎలపైనే దృష్టి పెట్టడం లేదు. పెట్రోల్ ఇంజిన్ వాహనాలు, హైబ్రిడ్ కార్లు ఁ వాహనాలపై కూడా పెట్టుబడులు కొనసాగించనుంది. ఎఅఇ వాహనాలు తమ వ్యాపారంలో కీలకంగా కొనసాగుతాయని హిసాషి టకేయుచి తెలిపారు. కంప్రెస్డ్ బయోగ్యాస్ కూడా భవిష్యత్తులో ఈ వాహనాలకు డిమాండ్ కొనసాగేందుకు సహాయప డుతుందని కంపెనీ భావిస్తోంది. మారుతి కొత్త తయారీ ప్లాంట్లను కూడా విభిన్నంగా రూపొందిస్తోంది. ఒకే ప్రొడక్షన్ లైన్‌పై , హైబ్రిడ్ వాహనాలు, సీఎన్జీ కార్లు ఁ వాహనాలను తయారు చేసే విధంగా ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దీంతో మార్కెట్‌లో ఏ రకం వాహనాలకు డిమాండ్ పెరిగితే ఆ దిశగా ఉత్పత్తిని వేగంగా మార్చుకోవచ్చు.

మొత్తంగా చూస్తే.. చిన్న విషయంలో మారుతి తొందరపడటం లేదు. ముందుగా ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి, ఆ తర్వాత చిన్న ఎలక్ట్రిక్ కార్లను భారత మార్కెట్‌లోకి తీసుకురావాలని కంపెనీ వ్యూహంగా కనిపిస్తోంది.

# ఇరుకురోడ్ల విస్తరణ పనులు షురూ...

హైదరాబాద్, సెప్టెంబర్ 3, హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ అమలు చేస్తున్న వన్‌వే ట్రాఫిక్ విధానం 15 రోజులు పూర్తయిన నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఫిల్మ్‌నగర్, జర్నలిస్ట్ కాలనీ, రోడ్ నంబర్ 45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్క్ మెయిన్‌గేట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను గమనించారు. బాటిల్‌నెక్స్ తొలగించేందుకు రోడ్ల విస్తరణ, మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, యుటిలిటీల తరలింపునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు చుట్టూ వన్‌వే విధానం అమలవుతున్న సంగతి తెలిసిందే. కొత్త అండర్‌పాసులు, బ్రిడ్జిల నేపథ్యంలో ఈ మార్గంలో వన్‌వే విధానం అమలు చేస్తున్నారు. అయితే వన్ వే తీరుతెన్నులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వన్ వే అమల్లోకి వచ్చి దాదాపు 15 రోజులు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటివరకు గమనించిన అంశాలు, ఆ మార్గంలోని వాహనదారుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఫిల్మ్‌నగర్, జర్నలిస్ట్ కాలనీ, రోడ్ నం.45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు మెయిన్‌గేట్ కూడళ్ల వద్ద ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు.ఆయా జంక్షన్ల వద్ద వెహికల్స్ ఆటంకం లేకుండా సాఫీగా ముందుకు సాగిపోయేలా చేపట్టాల్సిన దిద్దుబాటు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. వెహికల్స్ వేగం మందగిస్తున్న బాటిల్ నెక్ ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో రోడ్లను మరింతగా విస్తరించాలని నిర్ణయించారు. అవసరమైన చోట రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజీ సమస్యలను కూడా పరిష్కరించాలని అధికారులు నిర్ణయించారు. ముఖ్యంగా ఫిల్మ్‌నగర్ జంక్షన్ నుంచి రోడ్ నం.45 జంక్షన్ మధ్య వెహికల్స్ రాకపోకలను సులభతరం చేసేందుకు ప్రాధాన్య క్రమంలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రిక్ స్తంభాలు, వాటర్ సప్లయ్ పైపులు, డ్రైనేజీ తదితర యుటిలిటీ లైన్లను యుద్ధప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలించాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధిలో భాగంగా కేబీఆర్ పార్కు చుట్టూ చేపడుతున్న హెచ్-సిటీ ప్రాజెక్టు ఫ్లై ఓవర్లు, అండర్ పాసుల నిర్మాణం కోసం అమలు చేస్తున్న ఈ వన్-వే విధానానికి వాహనదారులు సహకరిస్తున్నారని సజ్జనార్, కర్ణన్ పేర్కొన్నారు.

# కేటీఆర్ మైండ్ గేమ్..

హైదరాబాద్, సెప్టెంబర్ 3 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేయని ప్రతిపక్ష నేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఊరూవాడ నిరసనలు చేపట్టాలని కూడా పిలుపునిచ్చారు. వ్యూహాత్మకంగా విసిరిన కేసీఆర్ రాజీనామా బాణాన్ని తట్టుకోవడం బీఆర్ఎస్‌కు తాత్కాలికంగా ఇబ్బందికర అంశమే అయినప్పటికీ, కేసీఆర్ మార్కు మైండ్ గేమ్‌లో ఇది కొత్తేమీ కాదు. ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారనే దాడిని రేవంత్ తీవ్రతరం చేయడాన్ని బీఆర్ఎస్ అధినాయకత్వం ఒక డైవర్షన్ ప్లాన్ గానే అభివర్ణిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన 1,000 రోజుల పాలనా కాలంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతుబంధు, రుణమాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ రీజువినేషన్ వివాదాల నుండి ప్రజా దృష్టిని మళ్లించడానికే రేవంత్ ఈ వ్యక్తిగత విమర్శల ఎత్తుగడను ఎంచుకున్నారని హరీష్ రావు వంటి సీనియర్ నేతలు వెంటనే గళమెత్తారు. రేవంత్ సృష్టిస్తున్న ఈ నెగెటివ్ నారేటివ్‌ను బ్రేక్ చేయడానికి కేసీఆర్ ఇప్పటికే అంతర్గతంగా ఐదు అంచెల ప్రతివ్యూహాన్ని సిద్ధం చేసుకున్నారు.కేసీఆర్ అమలు చేయబోయే మొదటి ప్రతివ్యూహం తెలంగాణ ఆత్మగౌరవ కార్డు . తాను కేవలం ఒక రాజకీయ నాయకుడిని మాత్రమే కాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన పితామహుడిననే భావన ప్రజల్లో ఇప్పటికీ ఉంది. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిన నన్ను, కేవలం కొన్ని రోజుల సభలకు హాజరు కాలేదన్న సాకుతో రేవంత్ అవమానిస్తున్నారు అనే సెంటిమెంట్‌ను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రేవంత్ చేస్తున్న విమర్శలను తెలంగాణ సాధకుడిపై జరుగుతున్న దాడి గా మలచడం కేసీఆర్ మొదటి ఎత్తుగడ.రెండవది, ఎన్నికల సమయంలో ప్రచారానికి వస్తే రేవంత్ వేసిన పదవుల కోసం బయటకు వస్తున్నారు అనే ముద్ర వేస్తారు. దీన్ని చెరిపేసేందుకు సమయానుకూల రీ-ఎంట్రీ వ్యూహం బీఆర్ఎస్ ఖరారు చేసుకునే అవకాశం ఉంది. రేవంత్ సవాలు చేశారని లేదా కాంగ్రెస్ ధర్నాలు చేస్తోందని వెంటనే రోడ్డుపైకి వస్తే, అది రేవంత్ గెలుపు కిందకే వస్తుంది. అందుకే ఈ నిరసనల వేడి చల్లారాక, సరైన రాజకీయ వాతావరణం చూసుకుని భారీ బహిరంగ సభ ద్వారా కేసీఆర్ గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. తాను బయటకు వస్తే అది సొంత రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, కాంగ్రెస్ పాలనలో నష్టపోతున్న రైతులు, చేతివృత్తుల వారు, నిరుద్యోగుల సంక్షేమం కోసమేనని నిరూపించేలా కేసీఆర్ పర్యటనల రూట్ మ్యాప్ ఉండబోతోందిఅసెంబ్లీ డిబేట్‌ను ఆయుధంగా మార్చుకోవడం ద్వారా బీఆర్ఎస్ గట్టి షాక్ ఇవ్వాలన్న ఆలోచనలో ఉంది. సెప్టెంబరులో జరగనున్న శాసనసభ సమావేశాలకు హాజరై, కాంగ్రెస్ ఎదుర్కొంటున్న వైఫల్యాలను, అమలు కాని హామీలను నేరుగా సభలోనే ఎండగట్టడం. రేవంత్ విసిరిన 1000 రోజుల పాలన సవాలును స్వీకరించి, సభ సాక్షిగా గణాంకాలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే, రేవంత్ సృష్టించిన పనిచేయని నాయకుడు అనే ముద్ర ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోతుందనేది కేసీఆర్ నమ్మకం. రేవంత్ రెడ్డి విసురుతున్న వ్యక్తిగత విమర్శలకు నేరుగా కేసీఆర్ సమాధానం ఇవ్వకుండా, కేటీఆర్, హరీష్ రావులను రేవంత్‌పైకి దాడికి దింపడం. ప్రభుత్వంపై ఉన్న ప్రజాగ్రహాన్ని ప్రతిబింబించేలా రోడ్ల మీదకు కేడర్‌ను తరలించడం ద్వారా కాంగ్రెస్ చేస్తున్న కేసీఆర్ రాజీనామా ఆందోళనలను కౌంటర్ చేయడం ఇప్పటికే ప్రారంభమైందిరేవంత్ రెడ్డి ఆడుతున్నది దూకుడుతో కూడిన పొలిటికల్ అఫెన్సివ్ గేమ్ అయితే, కేసీఆర్ అనుసరిస్తున్నది ఆయనమార్క్ స్ట్రాటజిక్ సైలెన్స్ వ్యూహం. కాంగ్రెస్ పాలనపై ప్రజా వ్యతిరేకత పరాకాష్టకు చేరే వరకు వేచి చూసి, సరైన సమయంలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టడం ద్వారా రేవంత్ రెడ్డి వేసిన ముద్రను తిప్పికొట్టడమే కేసీఆర్ ముందున్న అసలైన సవాలు.

### బొల్లారం పోలీస్స్టేషన్ పరిధిలో డిటోనేటర్ల కలకలం

సికింద్రాబాద్ బోల్లారాం లో ని మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ క్యాంపు సమీపంలో డిటోనేటర్లు గుర్తించారు. ఫైరింగ్ రేంజ్ వెనుక గోడ సమీపంలో లేత ఆకుపచ్చ ప్లాస్టిక్ బకెట్లో డిటోనేటర్లు వుంచారు. గోల్ఫ్ ఎన్క్లేవ్ వెంచర్ సమీపంలో అనుమానాస్పదంగా బకెట్ గుర్తించారు. బకెట్లో 8 బండిల్స్లో 160 ఎలక్ట్రికల్ డిటోనేటర్లు ఉన్నట్లు గుర్తించారు. ఒక్కో బండిల్లో 20 డిటోనేటర్లు.. మొత్తం విలువ సుమారు రూ.32 వేలు. ఆర్మీ సిబ్బంది సమాచారంతో బొల్లారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మల్కాజిగిరి బాంబ్ డిస్పోజల్ టీమ్కు సమాచారం ఇచ్చారు. డాగ్ రుద్రతో కలిసి ఘటనాస్థలిని బాంబ్ డిస్పోజల్ టీం పరిశీలించింది.

# రైల్వేపై కేరళ మానవ హక్కుల సంఘం మండిపాటు

## 2 లక్షల జరిమానా

తిరువనంతపురం, సెప్టెంబర్ 3, ఖచ్చితమైన రిజర్వేషన్ టికెట్ ఉన్నప్పటికీ.. అర్ధరాత్రి పూట ఓ మహిళా ప్రయాణికురాలిని రైలు నుంచి దింపేసి దురుసుగా ప్రవర్తించిన ఘటనపై కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. తీవ్ర వేధింపులకు గురైన బాధితురాలికి రూ. 2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని భారతీయ రైల్వే శాఖను ఆదేశించింది. కమిషన్ ఛైర్‌పర్సన్ జస్టిస్ అలెగ్జాండర్ థామస్ ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేస్తూ.. నెల రోజుల్లోగా ఈ పరిహారాన్ని బాధితురాలికి చెల్లించి, ఆ వివరాలను కమిషన్‌కు నివేదించాలని స్పష్టం చేశారు.2023 జులై 30వ తేదీన జయస్మిత అనే మహిళా ప్రయాణికురాలు వడక్కన్ చేరీ నుంచి తిరువనంతపురం ప్రయాణించేందుకు ముందస్తుగా రైలు టికెట్ రిజర్వు చేసుకున్నారు. నిర్ణీత సమయానికి రైలు ఎక్కిన ఆమె.. తాను రిజర్వ్ చేసుకున్న బెర్తు వద్దకు వెళ్లి చూడగా అక్కడ మరొక వ్యక్తి కూర్చుని ఉన్నాడు. ఇదే విషయమై ఆమె వెంటనే విధుల్లో ఉన్న ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ)ను కలిసి పరిస్థితిని వివరించింది. అయితే టీటీఈ బాధ్యతాయుతంగా వ్యవహరించకపోగా.. ఆమె ఆన్‌లైన్ టికెట్ క్యాన్సిల్ అయిందంటూ అసహనం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో వారిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. టీటీఈ ప్రయాణికురాలితో అత్యంత దురుసుగా, నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించారు. అంతటితో ఆగకుండా టికెట్ లేకుండా అక్రమంగా ప్రయాణిస్తోందనే నింద మోపి.. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సిబ్బందిని పిలిపించి అర్ధరాత్రి పూట ఆమెను బలవంతంగా రైలు నుంచి దింపేశారు. ఆపై అరెస్టు చేయించారు. ఒక మహిళ అని కూడా చూడకుండా అర్ధరాత్రి వేళ ఇలా అరెస్టు చేయించడం తీవ్ర వివాదాస్పదమైంది.అయితే ఈ సంఘటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడం, తీవ్ర ఒత్తిడి రావడంతో రైల్వే శాఖ ఆమెపై నమోదు చేసిన అక్రమ కేసును ఉపసంహరించుకుంది. అయితే తనకు జరిగిన అన్యాయం, అర్ధరాత్రి ఎదుర్కొన్న మానసిక క్షోభపై జయస్మిత కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం ప్రయాణికురాలి హక్కులను కాలరాశారని, టీటీఈ, ఆర్పీఎఫ్ సిబ్బంది ప్రవర్తన పూర్తిగా అనాగరికంగా ఉందని కమిషన్ అభిప్రాయపడింది. బాధితురాలికి పరిహారంగా రూ.2 లక్షలు చెల్లించాలని ఆదేశిస్తూ రైల్వే అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కొండా వివాదం.. సునామీయేనా

హైదరాబాద్, సెప్టెంబర్ 3, తెలంగాణ మంత్రివర్గంలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించడం దాదాపు ఖాయమైనట్లేనని గాంధీ భవన్ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, మల్లికార్జున ఖర్గేలతో భేటీ అయి పార్టీ క్రమశిక్షణ, మంత్రి వైఖరిపై స్పష్టమైన సమాచారం అందించినట్లు తెలుస్తోంది. అయితే, ఆమె చేత ముందే రాజీనామా చేయించాలా లేక రాబోయే కేబినెట్ విస్తరణలో భాగస్వామ్య మార్పుగా చూపి గౌరవంగా పక్కన పెట్టాలా అనే అంశంపైనే అధిష్టానం కసరత్తు చేస్తోంది.ఈ వివాదానికి ప్రధాన కారణం మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత కాంగ్రెస్ నాయకత్వం , సీఎం రేవంత్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకుని చేసిన తీవ్రమైన వ్యాఖ్యలే . ఇప్పటికే టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ ఈ వ్యవహారంపై నివేదికను సేకరించి అధిష్టానానికి నివేదించింది.

కేవలం ఒక బీసీ మహిళా మంత్రిపైనే వేటు వేస్తే సమాజంలో లేదా పార్టీ వర్గాల్లో ప్రతికూల సంకేతాలు వెళ్తాయనే భావనతో, ఈ మార్పును కేవలం సురేఖ తొలగింపుగా కాకుండా పూర్తి స్థాయి కేబినెట్ పునర్వ్యవస్థీకరణగా చూపించేందుకు కాంగ్రెస్ పెద్దలు వ్యూహరచన చేస్తున్నారు.మరోవైపు, ఈ పరిణామాలను కొండా దంపతులు తేలిగ్గా తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము దశాబ్దాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించామని, తమను కేబినెట్ నుంచి ఏకపక్షంగా తొలగిస్తే ఊరుకునేది లేదని వారు పరోక్ష హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఒకవేళ బలవంతంగా పదవి నుంచి తప్పిస్తే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి వరంగల్ ఈస్ట్ స్థానానికి ఉపఎన్నిక తీసుకువచ్చే ధోరణిలో వారు ఉన్నట్లు తెలుస్తోంది. ఇది జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు తెచ్చిపెట్టడం ఖాయం. కాంగ్రెస్ అధిష్టానానికి ఇది అత్యంత క్లిష్టమైన సమస్యగా మారింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకురాలిగా ఉన్న కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ బీసీ వ్యతిరేక వైఖరి అవలంబిస్తోందని విమర్శించే అవకాశం ఉంది. ఈ రాజకీయ నష్టాన్ని భర్తీ చేసేందుకే మున్నూర్ కాపు సామాజిక వర్గానికే చెందిన విప్ ఆది శ్రీనివాస్ లేదా ఇతర సీనియర్ బీసీ నేతలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఈ కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ వంటి ఇతరుల ప్రవేశంపై కూడా ఊహాగానాలు సాగుతుండటంతో, కేవలం ఒకే మంత్రిని టార్గెట్ చేశారనే భావనను తగ్గించేందుకు అధిష్టానం శ్రమిస్తోంది. అయితే కొండా దంపతుల తిరుగుబాటు నైజం తెలిసిన కాంగ్రెస్ పెద్దలు, ఆమెను అసంతృప్తికి గురికాకుండా ఇతర కీలక నామినేటెడ్ పోస్టుతో నచ్చజెప్పే ప్రయత్నాలు కూడా సమాంతరంగా సాగిస్తున్నారు.

రేవంత్ రెడ్డి తన పాలనాపరమైన, పార్టీ పరమైన పట్టును నిరూపించుకోవడానికి ఈ నిర్ణయం కీలకంగా మారింది. ఒకవేళ కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించి, ఆమె తిరుగుబాటు బావుటా ఎగరేస్తే తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విబేధాలు రచ్చకెక్కడం ఖాయం. రాబోయే ఢిల్లీ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిప్పుతుందో వేచి చూడాలి.

# సింపతీ ఆయుధం సానుకూలతలు , సవాళ్లు

నిజామాబాద్, సెప్టెంబర్ 3 తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభ వేదికగా కన్నీళ్లు పెట్టుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి జైలు జీవితం గడపడం, ఆ తదనంతర పరిణామాల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి తనను పక్కన పెట్టడం, కుటుంబపరంగా ఎదుర్కొన్న ఒంటరితనాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. భారత రాజకీయాల్లో కన్నీళ్లు, భావోద్వేగాలు ఎప్పుడూ అత్యంత ప్రభావవంతమైన సెంటిమెంట్ ఆయుధాలే. ప్రత్యేకించి మహిళా నాయకులు ప్రజా సమక్షంలో తమ ఆవేదనను వెళ్లగక్కినప్పుడు, ప్రజలు దానిని సొంత బిడ్డ లేదా సోదరి పడుతున్న కష్టం గా భావిస్తే అది బలమైన రాజకీయ సింపతీగా మారి ఓట్ల రూపంలో వ్యక్తమయ్యే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.నిజామాబాద్ కోడలిగా మీ ముందుకు వచ్చాను, మీ బిడ్డగా అడుగుతున్నాను అని కవిత పిలుపునివ్వడం ద్వారా పక్కా లోకల్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేశారు. 2014లో ఎంపీగా గెలిచి, 2019లో ఓటమి చవిచూసిన నిజామాబాద్ మళ్లీ తన రాజకీయ పునరాగమనానికి సరైన వేదిక అని ఆమె భావిస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి వేరుపడి తెలంగాణ రక్షణ సేన పేరిట కొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ తరుణంలో, తనకు జరిగిన అన్యాయాన్ని మరియు పడ్డ కష్టాలను ప్రజల ముందు ఉంచి సానుభూతి సాధించడం కవిత ముందస్తు రాజకీయ వ్యూహంలో అత్యంత కీలక భాగం. నాయకుల కన్నీళ్లు ఒక్కసారికి ప్రజల దృష్టిని ఆకర్షించగలవు. కానీ ఆ కన్నీళ్లను ఓట్లుగా మార్చాలంటే క్షేత్రస్థాయిలో సెంటిమెంట్‌కు తోడు బలమైన సంస్థాగత నిర్మాణమూ అవసరం. తెలంగాణలోని మహిళా ఓటర్లతో కవితకు బతుకమ్మ పండుగ ద్వారా మొదటి నుంచీ ప్రత్యేక అనుబంధం ఉంది. జైలు కష్టాలను, సొంత పార్టీలోనే సొంత నాయకులే పక్కన పెట్టారన్న ఆవేదనను బహిర్గతం చేయడం వల్ల ద్వితీయ శ్రేణి మహిళా కేడర్‌లో సానుభూతి వ్యక్తమయ్యే అవకాశం ఉంది. బిఆర్ఎస్ అసలైన టిఆర్ఎస్ పేరులోని తెలంగాణ గుండెచప్పుడును కోల్పోయిందని విమర్శిస్తూ, తాను తెలంగాణ రక్షణ సేన గా రావడం ద్వారా గులాబీ కేడర్‌ను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె ప్లాన్. తాను అనుభవించిన శిక్ష అక్రమ కేసుల వల్ల వచ్చిందేనని నిరూపించుకునే ప్రయత్నం ఈ సభలో స్పష్టంగా కనిపించింది. కవిత సెంటిమెంట్ కార్డు ఉపయోగిస్తున్నప్పటికీ, కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్లు ఆమెపై చేసిన అవినీతి ఆరోపణలను ప్రజలు ఎంతవరకు మర్చిపోతారు అనేది పెద్ద ప్రశ్న. లిక్కర్ కేసులో జైలుకు వెళ్లడంపై ప్రతిపక్షాలు వేసే విమర్శల దాడిని ఈ కన్నీళ్ల సెంటిమెంట్ దాటగలదా అనేది చూడాలి. కేవలం సానుభూతి మాత్రమే ఎన్నికలను గెలిపించలేదు. కొత్తగా పెట్టిన పార్టీకి గ్రామస్థాయిలో పోలింగ్ బూత్ కమిటీలు, బలమైన నాయకత్వం నిలబడకపోతే, ఓటర్ల సానుభూతి ఓటుగా మారకుండా కేవలం జాలి గానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.రాజకీయాల్లో సానుభూతి అనేది ఒక ప్రారంభ పాయింట్ మాత్రమే గానీ, అది విజయాన్ని నిర్ణయించే ఆఖరి మెట్టు కాదు. గతంలో ఇందిరా గాంధీ నుంచి మొదలుకొని సోనియా గాంధీ, జగన్ మోహన్ రెడ్డి , జయమ్మ వరకు సెంటిమెంట్ వర్కవుట్ అయిన సందర్భాలు ఉన్నాయి. కానీ కవిత విషయంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం బలమైన సంక్షేమ పథకాలతో ఉండటం, మరోవైపు బీజేపీ నిజామాబాద్‌లో బలంగా పాతుకుపోవడం వల్ల పోటీ త్రిముఖంగా ఉంది. నిజామాబాద్ వేదికగా కవిత రగిల్చిన ఈ సెంటిమెంట్ మంటలు ఆమెకు రాజకీయంగా కొంత పునాదిని, ఉనికిని కల్పించవచ్చు. అయితే, ఈ సానుభూతిని కేవలం కన్నీళ్ల ప్రసంగాలకే పరిమితం చేయకుండా, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే స్ట్రాంగ్ లీడర్ గా రూపాంతరం చెందితేనే తెలంగాణ రక్షణ సేన సక్సెస్ అయ్యే అవకాశాలు ఉంటాయి.

# నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం

## ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం : జిల్లా రిజిస్ట్రార్ స్థిత ప్రజ్ఞ

**వేములవాడ, సెప్టెంబర్ 3 (ప్రజాబలం):** వేములవాడ పట్టణ ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత చేరువ కానున్నాయి. పట్టణంలోని మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్



కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందించే సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, వేగంగా, పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజలు రిజిస్ట్రేషన్ పనుల కోసం ఎలాంటి



ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు.
వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అందుబాటులోకి రావడంతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత సౌకర్యవంతంగా అందనున్నాయని




అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మెరుగైన సేవలు అందించడమే మా బాధ్యత
జిల్లా రిజిస్ట్రార్ స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ బాధ్యత అని అన్నారు. నూతన కార్యాలయంలో ప్రజలకు అవసరమైన సేవలను త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది పనిచేస్తారని పేర్కొన్నారు. నూతన కార్యాలయం ప్రారంభంతో వేములవాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయి. మెరుగైన వసతులతో కూడిన కార్యాలయం అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, సబ్ రిజిస్ట్రార్ దేవరం విజయభాస్కర్, సిబ్బంది పుష్పలత,రజిత , శ్రీలత ప్రజాప్రతినిధులు, నాయకులు, డాక్యుమెంట్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" విజయవంతం చేయడానికి HoD శాఖల్లో సన్నాహక సభలు



హైదరాబాద్, సెప్టెంబర్ 3, 2026: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని




TGEJAC రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ɾ+జుజీూజ హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, కన్వీనర్ శ్రీ వెంకట్ గండూరి, ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ హరికృష్ణ పంతులు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ ఎం.బి. కృష్ణా యాదవ్ మరియు ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ కుర్రాడి శ్రీను గార్ల ఆధ్వర్యంలో వివిధ ఎశీణ శాఖల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, ఆబ్కారీ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, ప్రజారోగ్య వైద్య విధాన పరిషత్ తదితర శాఖల్లో ఉద్యోగులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఉద్యోగులను చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్యోన్ముఖులను చేస్తూ, సెప్టెంబర్ 10న పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మన డిమాండ్లు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట్ గండూరి, శ్రీ ఎం.బి. కృష్ణా యాదవ్, శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి, శ్రీ పంతులు హరికృష్ణ, శ్రీ నాగిరెడ్డి, శ్రీ కుర్రాడి శ్రీను, శ్రీ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్మానీ రాజు, టి.ఎల్. స్వామి, వేదిక్, శ్రీధర్, ఖదీర్, కిరణ్, దాస్, హరి, క్రాంతి, ప్రభాకర్, సుజాత, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే, సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన "ఉద్యోగ పోరుబాట" గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.




# ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



హైద్రాబాద్ సెప్టెంబర్ 3: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్యాత్మిక ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో నాచారం లోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉమారాణి మరియు లలితా సహస్రనామ పారాయణ భజన మండలి ఆధ్వర్యంలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని , ఈ శివలింగములు స్థాపన చేసేదమని, ఆసక్తి గల మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు..

# చిన్నారుల కృష్ణలీలలతో సందడిగా మారిన శ్రీ చైతన్య స్కూల్

## కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి..

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి, సెప్టెంబర్ 3:** వేములవాడ వెంకటేశ్వర శ్రీ చైతన్య పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో హాజరై సందడి చేశారు. కృష్ణుని బాల్య లీలలు, గోపికలతో ఆయన అనుబంధాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల వేషధారణలు, వారి ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు, ధర్మం, ప్రేమ, సత్యం, స్నేహం వంటి విలువలను చిన్నారులకు పరిచయం చేయడం ద్వారా వారిలో నైతిక విలువలను పెంపొందించవచ్చన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం కృష్ణనామస్మరణతో సందడిగా మారింది. పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కృష్ణాష్టమి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్లు సునీల్ కుమార్, మమత, ప్రిన్సిపాల్ సుదేశీ, డీన్ అంజయ్య, సీ-బ్యాచ్ ఇన్‌చార్జ్ అరుణ్ కుమార్, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రవళిక, శివాని, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ హరీష్, అరుణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, పీఈటీ సుధాకర్, మారుతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పక్కాగా నమోదు చేయాలి: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, సెప్టెంబరు 3:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)-2026లో భాగంగా నోటీసులపై విచారణ, పరిష్కార ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ఓటర్ల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా పర్యటనలో భాగంగా గురువారం అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మను చౌదరి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరిచిన గోదామును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తనిఖీ చేశారు.



అనంతరం ఎస్ఐఆర్ నోటీసులపై జరుగుతున్న విచారణ ప్రక్రియలో భాగంగా కీసర మండలం నర్సంపల్లి, మేడ్చల్ మండలం మునీరాబాద్, దుండిగల్ మండలం దొమ్మరపోచంపల్లి ప్రాంతాల్లో నిర్వహిస్తున్న విచారణలను పరిశీలించారు. ఓటరు వివరాల నిర్ధారణ, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయిలో అందిస్తున్న సహాయం, రికార్డుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను స్వయంగా పరిశీలించారు.

జిల్లాలో ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలను ఆదేశించారు.

మ్యాపింగ్ కాని ఓటర్లపై ప్రత్యేక దృష్టిలి

మ్యాపింగ్ జరగని ఓటర్లు, ఓటరు కార్డుల్లో ఉన్న వ్యత్యాసాలకు సంబంధించిన రికార్డులు, దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరైనప్పుడు వారి వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అవసరమైన ఆధారాలను ధ్రువీకరించిన అనంతరం మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా సంబంధిత పత్రాల పరిశీలనలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులు కొనసాగించాలని సూచించారు.

విచారణ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను నిరంతరం సమీక్షిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ఆర్డీవోలు వెంకటరెడ్డి, శ్యామ్‌సుందర్, ఏఈఆర్‌ఓలు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ కత్తి శ్రీనివాస్‌కు గౌరవ డాక్టరేట్

## . యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో ఘన సత్కారం

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ తంగళ్ళపల్లి సెప్టెంబర్ 3 (ప్రజాబలం ప్రతినిధి)** విద్య, సామాజిక సేవ, యువత నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త డాక్టర్ కత్తి శ్రీనివాస్ ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. అమెరికాకు చెందిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ అండ్ ఎక్సలెన్స్ ఆయన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. పుదుచ్చేరిలోని కళింగ కల్చరల్ ఆడిటోరియంలో శనివారం రాత్రి అట్టహాసంగా జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు.




లక్షలాది మంది యువతకు మార్గదర్శి

కళాశాల ప్రొఫెసర్‌గా విద్యాబోధన చేస్తూనే, దేశవ్యాప్తంగా దాదాపు లక్ష మందికి పైగా విద్యార్థులకు డాక్టర్ శ్రీనివాస్ మార్గదర్శకత్వం మెంటార్‌షిప్ అందించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ హెడ్‌గా పలు రాష్ట్రాల ఉన్నతాధికారులు, ప్రభుత్వ, ప్రభుత్వేతర ఎన్ జి ఓ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ యువతకు ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. విధాన రూపకల్పన, విద్యార్థుల కౌన్సెలింగ్, మహిళా-శిశు సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

బాధ్యతను మరింత పెంచింది: డాక్టర్ కత్తి శ్రీనివాస్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఈ పురస్కారం నాపై సమాజం ఉంచిన బాధ్యతను మరింత పెంచింది. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తూ, యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా మరింత ఉత్సాహంతో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్, ట్రస్టీ జస్టిస్ డాక్టర్ టి. వెంకటేష్ అధ్యక్షత వహించగా, తమిళనాడు ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ పి.ఆర్. సంపత్, అంతర్జాతీయ న్యాయవేత్త డాక్టర్ పర్మీందర్ సింగ్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. అమృతవల్లి, జాతీయ మానవ హక్కుల కమిషనర్ డాక్టర్ టి. సుషుమ్నా రావు, మద్రాస్ హైకోర్టు హానరరీ అట్రిబ్యూటర్ డాక్టర్ ఎస్. సిద్ధార్థ్ , తదితరులు పాల్గొన్నారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న కత్తి శ్రీనివాసును కుటుంబ సభ్యులు,మిత్రులు, వివిధ రంగాల ప్రముఖులు అభినందించారు.

# రైతాంగానికి కాంగ్రెస్ సర్కారు అన్యాయం

## వెయ్యి రోజుల పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం . ‘ షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఉంటుందా?’ ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, సెప్టెంబర్ 3 ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం జహీరాబాద్‌లో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ (మోర్ సూపర్ మార్కెట్) వద్ద వ్యవసాయం, సాగునీరు, యూరియా కొరత, రైతుబీమాపై రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా






ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు మరింత పెరిగాయని విమర్శించారు. రైతుబంధు సకాలంలో అందకపోవడం, రైతుబీమా అమలులో నిర్లక్ష్యం, సాగునీటి ప్రాజెక్టులపై శ్రద్ధ లేకపోవడం, యూరియా కోసం రైతులు రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.

‘ షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఉంటుందా?’ అని ప్రశ్నించిన ఎమ్మెల్యే..

క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో లేవని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తోందని మండిపడ్డారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు కంట కన్నీరు వస్తే ప్రభుత్వానికి పతనం తప్పదని మాణిక్‌రావు అన్నారు. రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్‌కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, తంజిం, పీఏసీఎస్ చైర్మన్ స్రవంతి, అరవింద్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు యాకూబ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, నరసింహారెడ్డి, కలీం, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాత బస్తీలో మరో దారుణ హత్య

రంగా రెడ్డి నగర శివార్లో మైలార్ దేవ్ పల్లిలో పిస్ పరిధిలో మరో దారుణ హత్య చోటు చేసుకుంది. బుధవారం పల్లె చేర్వు వద్ద జరిగిన హత్య ఘటన 12 గంటలు అయినాగడవకముందే రాత్రి నడిరోడ్డుపై మరో యువకుడి దారుణ హత్య జరిగింది. వ్యక్తిని కత్తులతో కర్రలతో దుండగులు దాడి చేసి అతి దారుణంగా హత్య చేసి పారిపోయారు. హత్యకు గురైన యువకుడ్ని అబ్దుల్ రహూఫ్ గా గుర్తించారు.

# పాలిక్లినిక్ ఏర్పాట్లను పరిశీలించిన డీఎంహెచ్ఓ

## శాపూర్‌నగర్ యూపీహెచ్‌సీలో వైద్య సేవలపై డా. కె. ఆనంద్ సమీక్ష

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం సెప్టెంబర్ 3:** పట్టణ ప్రాంత ప్రజలకు సమీపంలోనే మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను దశలవారీగా పాలిక్లినిక్‌లుగా అభివృద్ధి చేస్తున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ తెలిపారు. ఇందులో భాగంగా శాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఆయన సందర్శించి పాలిక్లినిక్ ఏర్పాట్లను పరిశీలించారు.



ఈ సందర్భంగా పాలిక్లినిక్ ఏర్పాట్ల పురోగతి, అందుబాటులోకి రానున్న ప్రత్యేక వైద్య సేవలు, ప్రజలకు సేవలు అందించే విధానంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల జనాభా, భౌగోళిక పరిస్థితులు, వైద్య సేవల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను నిర్ణీత రోజుల్లో ఔట్‌పేషెంట్ విధానంలో అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సేవల సమయాలు, వారానికి ఎన్ని రోజులు నిర్వహించాలి, అవసరమైన సందర్భాల్లో ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫరల్ చేసే విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు.

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలిలి

శాపూర్‌నగర్ యూపీహెచ్‌సీలో పెండింగ్‌లో ఉన్న సివిల్ రిపేర్స్, పునరుద్ధరణ, చిన్నపాటి మరమ్మతు పనుల స్థితిగతులను డా. ఆనంద్ పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, అన్ని విభాగాలు సక్రమంగా పనిచేసేలా, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలిక్లినిక్‌ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర కార్యాలయం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పాలిక్లినిక్‌కు సంబంధించిన యూనిఫాం బ్రాండింగ్, రంగుల గుర్తింపు విధానాన్ని పూర్తిగా అమలు చేయాలని సూచించారు. అవసరమైన వైద్య పరికరాలు, ఫర్నిచర్‌ను సమకూర్చడంతో పాటు వాటి సరఫరా, ఏర్పాటు పూర్తయ్యాయా? వినియోగానికి సిద్ధంగా ఉన్నాయా? అనే అంశాలను నిర్ధారించాలని తెలిపారు.

టీబీ రోగులకు ఆర్థిక సాయం సకాలంలో అందాలిలి

అనంతరం యూపీహెచ్‌సీలో టీబీ కార్యక్రమం అమలుపై డా. ఆనంద్ సమీక్ష నిర్వహించారు. టీబీ నిర్ధారణ అయిన రోగులకు అందించాల్సిన నిక్షయ్ పోషణ్ యోజన కింద ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన రోగుల చెల్లుబాటయ్యే బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాలను సేకరించి, ధ్రువీకరించి జిల్లా కార్యాలయానికి సమర్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వివరాల్లో లోపాల కారణంగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం ఆలస్యం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

అదేవిధంగా హెచ్ఐవీ కేసుల నిర్వహణపై సమీక్షించి, సంబంధిత రోగులకు అవసరమైన వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గర్భిణికి అందుతున్న వైద్య సేవలపై ఆరాలి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణి కేసును డా. ఆనంద్ స్వయంగా పరిశీలించారు. రోగికి అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అవసరమైన వైద్య సహాయంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు అవసరమైన ప్రత్యేక వైద్య సేవలను సమీపంలోనే అందించేలా పాలిక్లినిక్ అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డా. కె. ఆనంద్ అధికారులకు సూచించారు.

# మెట్ట ప్రాంతం లో మత్తు ఇంజెక్షన్ల విక్రయం కలకలం

### మత్తు కోసం ట్రెమడాల్ ఇంజెక్షన్లను వినియోగిస్తున్న యువత

### జంగారెడ్డిగూడెం సమీపంలోని పామాయిల్ తోటలో వాడేసిన ఇంజెక్షన్లను గుర్తించిన వైనం

జంగారెడ్డిగూడెం వైద్య అవసరాలకు మాత్రమే వినియోగించాల్సిన ట్రెమడాల్ ఇంజెక్షన్లను (నార్కోటిక్స్ మందులు) మత్తు పదార్థాలుగా వాడేందుకు అలవాటుపడ్డ యువ తకు అడ్డగోలుగా విక్రయిస్తున్న వైనాన్ని ఈగల్ బృందం గుట్టురట్టు చేసింది... జంగారెడ్డిగూడెం లోని పలు మెడికల్ షాపులలో భారీ స్థాయిలో ఈ నార్కోటిక్ ను విక్రయిస్తున్నట్లు తనిఖీలలో తేలింది. ఈగల్ టీం,ఏలూరు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విచారణ ముమ్మరంచేసారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలి

### మాజీ మంత్రి హరీశ్రావు హితవు



హైద్రాబాద్ సెప్టెంబర్ 3:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని మాజీ మంత్రి హరీశ్రావు హితవు పలికారు. అంబర్ పేట బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాట్లలకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని మండిపడ్డారు. మైకు దొరికితే కేసీఆర్ను విమర్శించడమే అజెండాగా పెట్టుకున్నారని స్పష్టం చేశారు. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు ఆయన రాజకీయ సంస్కారానికి అద్దం పడుతున్నాయని విమర్శించారు.

కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు మాని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీల అమలుపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## గాడ్సే పాలసీని అనుకరిస్తున్న బిజెపి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి



హైద్రాబాద్ సెప్టెంబర్ 3 : గాడ్సే పాలసీని బీజేపీ అనుకరిస్తుందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ

ఈ మధ్య బీజేపీ పార్టీ రాహుల్ గాంధీ దళిత వ్యతిరేకి అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారు.

ఉత్తరాఖండ్ లో సభలో ఖఅఎఎ మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్నారు... ఆ తరవాత బీజేపీ అనుబంధ నాయకులు సభ ప్రాంగణం ను క్లీన్ చేసారు.

ఇలాంటివి చేయకూడదు అని బీజేపీ,బీజేపీ అనుబంధ సంస్థ లకు సూచన. చేశారు. ఖర్గే రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు,దళిత నాయకుడు నీ ఆయన్ని అవమానించడం కరెక్ట్ కాదు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీప్రశ్నించారు.ఈ కామెంట్ ను కావాలనే బీజేపీ తప్పుగా ప్రచారం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీకి బాస్ రాహుల్ గాంధీ.ఆయన ఆ కుటుంబానికి ఆ అహంకారం లేదు.అహంకారం తో ఉన్న బీజేపీ పార్టీ ఎప్పుడూ వీరికి వ్యతిరేకంగా మాట్లాడతారు,పని చేస్తారన్నారు.ూఎఎర అనే భావన రాహుల్ గాంధీ కుటుంబానికి లేదు.ఖర్గే తో నడవాల్సిన సమయం లో ఆయన చేయి పట్టుకొని నడుస్తారు రాహుల్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బంగారు లక్ష్మణ్ ను నియమించి... మళ్ళీ ఎలా దించేయాలి అని ఆలోచన చేసి దించేసింది.అలాంటి ఆలోచన రాహుల్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ కి లేదు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం

### (హెచ్.ప్రతాప్)

కేఫ్ అంటే ఇప్పుడు కేవలం కాఫీ తాగే ప్రదేశం కాదు. స్నేహితుల సమావేశాలు, కుటుంబ వేడుకలు, యువత కలయికలు, ఆన్‌లైన్ ఆర్డర్లతో నగర జీవనంలో అవి ఒక భాగమయ్యాయి. అందంగా అలంకరించిన ప్రాంగణం, ఆకర్షణీయమైన మెనూ, రుచికరమైన వంటకాలతో వినియోగదారులను ఆకట్టుకుంటున్న కేఫ్‌ల వెనుక వంటగది ఎంత పరిశుభ్రంగా ఉందన్నది మాత్రం చాలాసార్లు ప్రశ్నగానే మిగులుతోంది. తాజాగా హైదరాబాద్‌లో టీజీ–సేఫ్ నిర్వహించిన తనిఖీలు ఈ నిర్లక్ష్యానికి సంబంధించిన ఆందోళనకరమైన వాస్తవాలను బయటపెట్టాయి.

సెప్టెంబర్ 2న తొమ్మిది ప్రత్యేక తనిఖీ బృందాలు హైదరాబాద్‌లోని 19 కేఫ్‌లు, స్నాక్ పాయింట్లను తనిఖీ చేశాయి. కొన్ని చోట్ల గడువు ముగిసిన, పాడైపోయిన ఆహార పదార్థాలు కనిపించాయి. బహిరంగంగా ఉంచిన చెత్తకుండీలు, అపరిశుభ్రమైన పరిసరాలు, ఆహార పదార్థాలపై వాలుతున్న ఈగలు, బొద్దింకల బెడద, సరైన నిల్వ విధానాలు పాటించకపోవడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఆహారం తయారు చేసే సిబ్బంది తలపాగా ధరించకపోవడం కూడా కనిపించింది.

సమస్య అక్కడితో ఆగలేదు. కొన్ని సంస్థలు చెల్లుబాటు అయ్యే ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, ఫోస్టేక్ శిక్షణ ధ్రువపత్రాలు, ఆహార సిబ్బంది ఆరోగ్య రికార్డులు, పెస్ట్ కంట్రోల్ వివరాలు వంటి తప్పనిసరి పత్రాలను కూడా సమర్పించలేకపోయాయి. ఆహార లేబులింగ్, ప్రదర్శన నిబంధనల్లోనూ లోపాలు గుర్తించారు. అంటే సమస్య ఒక్క పరిశుభ్రతకే పరిమితం కాలేదు; ఆహార భద్రతకు సంబంధించిన ప్రాథమిక ప్రమాణాలనే కొన్ని సంస్థలు విస్మరించినట్లు స్పష్టమవుతోంది.

దీంతో బాగ్‌లింగంపల్లి, పంజాగుట్టలోని కొన్ని కేఫ్‌లను చెల్లుబాటు అయ్యే ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్నందుకు మూసివేశారు. మదీనా బిల్డింగ్‌లోని ఒక హోటల్ లైసెన్సును సస్పెండ్ చేసి, కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించారు. అక్కడ పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మాంసం సహా ఇతర ఆహార పదార్థాల నిల్వ, నిర్వహణలో పలు లోపాలు బయటపడ్డాయి.

అనుమానాస్పద ఆహార పదార్థాలపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించారు. మొత్తం 15 ఆహార నమూనాలను సేకరించి కల్తీ నిర్ధారణ కోసం పరీక్షలకు పంపారు. దుమ్ము, ఈగలకు బహిర్గతమైన పాడైపోయే ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేశారు. టీ పొడి, అల్లం--వెల్లుల్లి పేస్ట్, బిస్కెట్లు వంటి పదార్థాలను అనుమానంతో స్వాధీనం చేసుకున్నారు.

ఉల్లంఘనలు గుర్తించిన మరికొన్ని సంస్థలకు 12 ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు, మరో ఐదు సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు. నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది తిరిగి తనిఖీ చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

టీజీ–సేఫ్ చర్యలు అభినందనీయం. కానీ తనిఖీ జరిగిన రోజున వంటగదిని శుభ్రం చేయడం కాదు; ప్రతి రోజూ ఆహార భద్రతను పాటించడం అసలు ప్రమాణం. లైసెన్సు గోడకు తగిలించి ఉంటే సరిపోదు. ఆహారం ఎక్కడి నుంచి వస్తోంది? ఎలా నిల్వ చేస్తున్నారు? ఎవరు తయారు చేస్తున్నారు? పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలకు ప్రతిరోజూ సమాధానం ఉండాలి.

అదే సమయంలో వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. రుచి, ధర, వాతావరణం మాత్రమే కాకుండా ఆహారం సురక్షితమా? అన్నదీ ప్రశ్నించాలి. అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.

ఎందుకంటే ఆహార వ్యాపారంలో నిర్లక్ష్యం సాధారణ తప్పిదం కాదు. ఒకరి నిర్లక్ష్యం వందల మంది ఆరోగ్యాన్ని ప్రభావితం చేయగలదు.

కేఫ్‌లో పెట్టేది కేవలం పళ్లెం కాదు---వినియోగదారుడి నమ్మకం.ఆ నమ్మకాన్ని కలుషితం చేస్తే, ఆహారం మాత్రమే కాదు... మొత్తం వ్యవస్థే అపవిత్రమవుతుంది.

ఆహారం ఆకలి తీర్చాలి---ఆరోగ్యాన్ని కాదు.పళ్లెంలో రుచి ఉండాలి... విషం కాదు.

## మహిళల భద్రతను పెంపొందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర డీజీపీ కి సిటిజన్ ఫోరం, తెలంగాణజన్ సేవా సంఘ్,అభిప్రాయ్ ల వినతిపత్రం

హైద్రాబాద్ సెప్టెంబర్ 3: తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల జరిగిన విషాద సంఘటనల నేపథ్యంలో మహిళల భద్రతను పెంపొందించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి (లాఢ ఆర్డర్) మహేష్ మురళీధర్ భగవత్ కు సిటిజన్ ఫోరం, తెలంగాణజన్ సేవా సంఘ్ లు విజ్ఞప్తి చేశాయి.ఈ మేరకు గురువారం సిటిజన్ ఫోరం, తెలంగాణజన్ సేవా సంఘ్ ప్రతినిధులు ఎల్.ఎం.చౌధరి, అశోక్ కుమార్, సురేష్ పండిట్, జీ.డి.పాఠక్, బినీత్ సింగ్ లు డిజిపి ని కలిసి వినతి పత్రం సమర్పించాయి.



తెలంగాణలో ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, మరియు సంస్థాగత జవాబుదారీతనం కోసం అంకితమైన పౌర సమాజ సంస్థల సమిష్టి ప్రాతినిధ్యమైన సిటిజన్ ఫోరం (తెలంగాణ), జన్ సేవా సంఘ్, మరియు అభిప్రయ్ తరపున విజ్ఞప్తి చేశారు.తెలంగాణ పోలీస్ శాఖ యొక్క నిరంతర ప్రయత్నాలను మరియు షీ టీమ్స్ వంటి కార్యక్రమాలను మేము అభినందిస్తూనే, ఇటీవల జరిగిన దారుణ సంఘటనలు, ఉద్యోగాలు చేసే మహిళలు తమ నివాస ప్రాంతాలలో లేదా వాట సమీపంలో కూడా ఎదుర్కొంటున్న తీవ్రమైన భద్రతాపరమైన లోపాలను ఎత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.ఈ బలహీనతలను వ్యవస్థాగతంగా పరిష్కరించడానికి పలు చూచనలు చేశారు.ఈ సంస్థలన్నీ, ఈ సంస్థకు స్ఫూర్తి అయిన వి.కె. సింగ్మార్గదర్శకత్వంలో నడుస్తున్నాయి.

## బీరాపల్లి సర్పంచ్ రావూరి జయరావుకు డాక్టర్ మట్టా దయానంద్ నివాళులు



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03:** వేంసూరు మండలం బీరాపల్లి గ్రామ సర్పంచ్ రావూరి జయరావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బీరాపల్లికి చేరుకుని జయరావు పార్థివదేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జయరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జయరావు మృతి గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డాక్టర్ మట్టా దయానంద్ పేర్కొన్నారు.

జయరావు గ్రామ అభివృద్ధి కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొని రావూరి జయరావుకు నివాళులర్పించారు.

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ.

### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం

### డిఆర్ డిఏ పిడి తల్లాడ మాజీ ఎంపిపీ దొడ్డ శ్రీనివాసరావు అభిప్రాయం.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 3:**అన్నారుగూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు.డీఆర్‌డీఏ పీడీ ఆధ్వర్యంలో అందజేసిన ఈ ఏకరూప దుస్తులను విద్యార్థులకు కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందించారు. విద్యార్థులందరూ సమానత్వ భావనతో, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించేందుకు ఈ ఏకరూప దుస్తులు దోహదపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమానికి తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు వేదికలుగా నిలవాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీ కే.వెంకటేశ్వర్లు,ఐకేపీ క్లస్టర్ సూపర్‌వైజర్ సాయమ్మ,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూడూరు లో బీఆర్ఎస్ నిరసన

రంగారెడ్డి ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అఓఅ 298 డివిజన్ నాయకులు అన్నారు. పూడూరు కిష్టాపూర్ డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహానికి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు పూలమాల వేసిన అనంతరం రైతు సేవా సహకార కార్యాలయం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తో గోస పెడుతుందని, పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుందని నాయకులు ఆరోపించారు. రైతులకు అందించే యూరియాను స్మార్ట్‌ఫోన్ అప్లికేషన్ ద్వారా రైతులు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి రైతుకు స్మార్ట్ ఫోన్ పట్ల అవగాహన ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. రైతు బీమా, రైతు రుణమాఫీ వంటి పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయడం లేదని మండిపడ్డారు. 420 ప్రభుత్వం కాబట్టే 420 హామీలను ఇచ్చి హామీలు నెరవేర్చడం లేదని విమర్శించారు.

## రేప్ కేసు నిందితుడిని ఎన్ కౌంటర్ చేయాలి

హైదరాబాద్ గిరిజన యువతి నర్సు శిరీషను హత్య చేసిన నిందితుడిని ఎన్ కౌంటర్ చేయాలని బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద విగ్రహం ముందు ఆమెకు బీజేపీ నేతలు వైద్యులు , నర్సులు నివాళ్ళు అర్పించారు. నర్స్ శిరిష మృతికి బాధ్యత వహిస్తూ హోంశాఖ మంత్రి పదవి నుండి ముఖ్యమంత్రి తప్పుకోవాలని రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రైవేటు హాస్పిటల్ లలో నర్సింగ్ సిబ్బందికి భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింగ్ సిబ్బంది కోసం ప్రత్యేక భద్రతా చట్టాలు తీసుకురావాలని కోరారు.

## ములుగు అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు. 1000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ఏటూరు నాగారం** ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు..

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమంతో పాటు ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత పదేళ్లలో జరగని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందన్నారు...

తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు..

ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు ప్రచారం, అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సీతక్క తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, అభివృద్ధి పనులను కళ్లారా చూస్తున్న ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు...

బిములుగు అభివృద్ధిని అడ్డుకునేలా తప్పుడు ప్రచారం చేసే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సీతక్క హెచ్చరించారు.




కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు...బి

ప్రతి గ్రామానికి సంక్షేమ ఫలాలు

ప్రజా ప్రభుత్వ పాలనలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు...

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు...

1000 రోజుల ప్రజా పాలనలో ములుగు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు...

బిఈ కార్యక్రమంలో ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ములుగు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, ఆర్టిఏ నెంబర్ వసంత శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్, మండల అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు జాడి రాంబాబు, మండల అధ్యక్షులు అందరూ మరియు మాజీ మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కే రంజిత్,మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ రెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...బి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ పార్టీ హైదర్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ చాట్ల రవి నియామకం



**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి నరేష్) సెప్టెంబర్ 3** శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ వారి సూచన మేరకు కాంగ్రెస్ సేవదళ్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ రమాకాంత్ రావు ప్రతిపాదించగా, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు శ్రీ మిద్దెల జితేందర్, చాట్ల రవిని హైదర్నగర్ డివిజన్ కాంగ్రెస్ సేవదళ్ కి ప్రెసిడెంట్ నియమించారు. ఈ విషయంలో చాట్ల రవి పిఏసి చైర్మన్ అరికపూడి గాంధికి మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ ని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ హైదర్ నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడుగా రామ్ నరేష్ నివాసి చాట్ల రవిని కాంగ్రెస్ పార్టీ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ రంగారెడ్డి ప్రెసిడెంట్ రమాకాంత్ నియమించడం జరిగింది.ప్రెసిడెంట్ గా నియమించినందుకు చాట్ల రవి పి ఏ సి చైర్మన్ ఎంఎల్ ఏ అరికపూడి గాంధీని తాజా మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ అన్నని కలసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హైదర్నగర్ డివిజన్ అధ్యక్షు లుగా నియామకమైన చాట్ల రవికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్,రంగారెడ్డి ప్రెసిడెంట్ రమాకాంత్ వారి చేతుల మీదుగా తన నియామక పత్రాలను అందుకున్నట్లు వివరించారు. నాకు ఈ బాధ్యత అప్పగించడం అంటే నా వెనుక ఉన్న పెద్దవాళ్ల ఆశీస్సులతో నాకు దక్కడం తాను అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ పదవిని నాకు కట్టబెట్టడం మరింత బాధ్యతను పెంచడమేన్నారు.నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మన డివిజన్లో అహర్నిశలు కష్టపడుతూ డివిజన్ ను మరింత అభివృద్ధి దశ లోకి తీసుకొచ్చేందుకు నిరంతరం ముందుంటానని ఈ సందర్భంగా తెలియజే శారు.తనకు ఎప్పుడు ముందుండాలన్న ఉద్దేశంతో నాతోటి స్నేహితులు కాలనీ వాసులు చూపిన ప్రేమను బంధాలు ఎప్పటికీ మర్చిపో కుండా వారికి ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారం కోసం తాను బాధ్యత వహి స్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ఏటూరు నాగారం** ఏటూరునాగారం, సెప్టెంబర్ 3: మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో గురువారం ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా దాదాపు 100 మంది విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలకు హాజరై సందడి చేశారు. విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.

పాఠశాల కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ ముందస్తుగా పూజలు నిర్వహించి కృష్ణాష్టమి వేడుకలను ప్రారంభించారు.

అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని జ్యోతి, ఏవో నగవత్ కిరణ్, నాగేంద్రమ్మ, భాగ్యలక్ష్మి, అనూష, శ్రావణి, పుష్పలత, జబిన, దివ్యసాయి, స్రవంతి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగూర్ కాల్వల లైనింగ్ కట్ట మరమత్తు పనులను వేగవంతం చేయాలి మంత్రి దామోదర్ రాజనర్సింహా





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** నిన్న బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలసి, జోగిపేట, నర్సింగ్ కళాశాలలు, ఆర్ అండ్ బి నీటిపారుదల శాఖ అధికారులతో, సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పెండింగ్ పనులు, భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించారు, నీటిపారుదల శాఖ అధికారులతో, సింగూరు ప్రాజెక్టు పరిధిలోని, కాలువల లైనింగ్ పనులు, కట్ట మరమ్మతులు, ప్రాజెక్టులకు వస్తున్న ఇన్ఫ్లో,డెడ్ స్టోరేజీ, సగటు నీటిమట్టం, నీటి నిర్వ సామర్థ్యం, పూర్తయిన పనులు, ఇంకా అవసరమైన నిధులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు, కాలువల లైనింగ్ కట్ట మరమరమత్తు పనులలో, ఎలాంటి జాప్యం లేకుండా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, నీటిపారుదల శాఖకు సంబంధించిన, ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా, పటిష్టమైన చర్యలు చేపట్టి సంరక్షించాలని సూచించరు, కాలువల పరిరక్షణకు అవసరమైన చర్యల్లో భాగంగా పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని, మంత్రి సూచించారు, కాలువల పనులకు అవసరమైన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు, సంబంధించిన సమగ్ర నివేదికను, ప్రభుత్వానికి పంపించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు, ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమాభారతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలిత దేవి, జిజిహెచ్ సూపర్డెంట్ మురళీకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లు, ఆర్ అండ్ బి నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు......

## ఏసీబీ వలలో సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్య

సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్య ఏసీబీ వలలో చిక్కినట్లు సమాచారం. బుధవారం జు ఉదయం ఏసీబీ అధికారులు సూర్యాపేట పట్టణంలోని మానస నగర్ లో ఉన్న సోమయ్య నివాసంలో మరియు హైదరాబాద్ హయత్ నగర్ సూర్య నగర్ లో సోదాలు నిర్వహిస్తున్నారు. సోదాల సందర్భంగా పలు కీలక పత్రాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలు, ఏ కేసు నేపథ్యంలో ఏసీబీ దాడులు చేపట్టిందనే అంశంపై అధికారిక సమాచారం ఇంకా వెలువడాల్సి ఉంది. ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి

## నేడు బిస్మిల్లా నూతన టిఫిన్ సెంటర్ ప్రారంభం.

### రుచికరమైన అల్పాహార వంటకాలతో నాణ్యతకు పెద్దపీట. ఎగ్ దోశ తయారీ మా ప్రత్యేకత. ప్రొప్రైటర్ షేక్,చాంద్ బి వెల్లడి.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 3:** తల్లాడ మండల కేంద్రంలో నూతన టిఫిన్ సెంటర్ కల్లూరు రోడ్డులో గల పంచాయతీ కాంప్లెక్స్ సముదాయములో రేపు ఘనంగా ప్రారంభం కానుంది. నాణ్యమైన పదార్థాలతో రుచికరమైన టిఫిన్లు, అల్పాహార వంటకాలను అందించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేసింది.ఉదయం వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివిధ రకాల టిఫిన్ వంటకాలను అందించనున్నట్లు నిర్వాహకులు షేక్. చాంద్ బి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల అభిరుచికి అనుగుణంగా రుచితో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇడ్లీ,వడ,దోశ పెసరట్టు, బోండా,బజ్జీ,తదితర వంటకాలతో ఎగ్ దోస మా ప్రత్యేకతతో టిఫిన్ సెంటర్‌ను నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.తల్లాడ పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ నూతన టిఫిన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరింది.రుచి మా ప్రతిజ్ఞ.మీ సంతృప్తి మా లక్ష్యం అనే నినాదంతో ప్రారంభం కానున్న ఈ నూతన టిఫిన్ సెంటర్ ను ప్రజలు ఆదరించి మా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని ఆశిస్తున్నాము.ఈ క్రమంలోనే తల్లాడ ప్రజలకు మరో మంచి ఆహార కేంద్రంగా నిలవనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.వివాహాది తదితర శుభకార్యాలకు ఆర్డర్ పై కూడా టిఫిన్స్ అందించగలమని యాజమాన్యం నిర్వాకురాలు చాంద్ బి తెలియజేశారు. ఆర్డర్స్ కోరువారు 9959300270 ఈ ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరని ఆమె కోరారు.



# కిష్టారం అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహణపై తీవ్ర ఆరోపణలు.

**గన్నేరు ఆకులు పడిన ఆహారం పెట్టడంతో ఐదుగురు చిన్నారులు అస్వస్థత?**

**చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రుల తీవ్ర ఆందోళన.**

**ఘటనపై పూర్తి విచారణ చేయాలన్న తల్లిదండ్రులు.**

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03:**సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ నిర్లక్ష్యంతో ఐదుగురు చిన్నారులు అస్వస్థతకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



అంగన్‌వాడీలో చిన్నారులకు అందించిన ఆహారంలో గన్నేరు ఆకులు పడినప్పటికీ అదే ఆహారాన్ని పిల్లలకు పెట్టారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీంతో ఐదుగురు చిన్నారులు అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.

అయితే ఈ ఘటనను బయటకు రాకుండా మూడు రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పిల్లలకు చికిత్స అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ప్రస్తుతం పిల్లల ఆరోగ్యం విషమించడంతో ఖమ్మం ఆసుపత్రి నుండి వరంగల్ తరలించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు అధికారులు అనుమతించడం లేదని, తమను నిర్బంధిస్తున్నారంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఖాశీగ్రెసు పాలనలో ధరణిమో వద్దశీటివి భూ-భారతి ముద్దశీటివి.



**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 3 సెప్టెంబర్ 2026**కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పరిపాలనలో హామీల వైఫల్యంతో వెయ్యిరోజుల గడువు తీరినను తెలంగాణ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలు అమలు చేయలేదని నిరసిస్తూ గురువారం రోజున మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్ భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు, సానుభూతి పరులు తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా జల మండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ ని కలువడం స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రత్యేకముగా ఎలాంటి నీటి సరఫరా బిల్లులు మంజూరు చేయకుండా గత 5 సంవత్సరాల క్రితం వాడిన నీటి వాడకంనకు ప్రస్తుత బిల్లులలో పాత బకాయిలుగా చూపిస్తూ వసూలుకు పాల్పడం సరిగాదని, అందు నిమిత్తం కొంత మంది ఉద్యోగస్థులు ప్రజలను మితిమీరీ ప్రవర్తిస్తు జులుం చేస్తున్నారని పిర్యాదు చేయడం జరిగింది. తదనంతరం మణికొండ, నెక్నాంపూర్ లోని మెజారిటీ ఆస్తులు దరిదాపు 1500 ఎకరాలపై 22-ఎ నిషేధిత భూ భారతి జాబితాలో పెట్టి స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజల ఆస్తి హక్కులకు భంగం కలిగిస్తూ రిజిస్ట్రేషన్లు కాకుండా సమస్యను జటిలం చేస్తున్నారని, అట్టి విధించిన నిషేధానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి తెలిపారు.






## అన్నీ వివరాలు ఆధిష్టానానికి చెప్పాను మంత్రి సురేఖ

హైదరాబాద్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఢిల్లీ పర్యటన ముగించుకుని బుధవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. అనంతరం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో మీడియాతో ఆమె మాట్లాడారు ఢిల్లీలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిశానని తెలిపారు. తనకు జరుగుతున్న పరిణామాలను వారికి వివరించానని అన్నారు. తాను చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకుని ఆలోచన మేరకు నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం హామీ ఇచ్చినట్లు మంత్రి కొండ సురేఖ వెల్లడించారు

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ములుగు**గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్‌ను పరిశీలించారు. గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా స్థితిని కలెక్టర్ పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## లోక్ అదాలత్‌పై న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం




**జహీరాబాద్, సెప్టెంబరు 3 ప్రజాబలం ప్రతినిధి:** ఈనెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యాయవాదులు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవితాదేవి సూచించారు. స్థానిక కోర్టు ఆవరణలో గురువారం న్యాయవాదులతో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. రాజీకి అవకాశమున్న కేసులను లోక్ అదాలత్ ద్వారా వీలైనంత ఎక్కువగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలపై కక్షిదారులకు న్యాయవాదులు అవగాహన కల్పించాలని కోరారు. కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌కు సంబంధించిన మరింత సమాచారం కోసం న్యాయవాదులను లేదా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గోపాల్, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఇక అంతా ఆన్‌లైన్‌లోనే..



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 03 ( ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా** :గ్రామాల్లోడిజిటలైజేషన్ ప్రక్రియ మొదలైంది. జీపీలకు సంబంధించిన సమగ్ర సమాచారం,డిజిటల్ ప్రొఫైల్‌లో నమోదు చేస్తున్నారు, గ్రామం అభివృద్ధి చెందాలంటే అక్కడి అవసరాలు, వనరులు, సమస్యలపై,సమగ్ర సమాచారం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియ చేపట్టారు, ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ శాఖల వద్ద విడివిడిగా ఉన్న సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు,ప్రభుత్వం డిజిటల్ విధానానికి శ్రీకారం చుట్టింది,ఇందులో భాగంగా గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతీ పంచాయతీ, కి ప్రత్యేక డిజిటల్ ప్రొఫైల్‌ను రూపొందిస్తోంది, గ్రామానికి సంబంధించిన సమగ్ర సమాచారం తోపాటు ప్రస్తుత అభివృద్ధి పనులు, వాటి పురోగతి, భవిష్యత్ ప్రణాళికలను, సైతం ఇందులో పొందుపరుస్తారు...

## భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్దు రావణ్



**జహీరాబాద్, సెప్టెంబర్ 3 ప్రజాబలం ప్రతినిధి:** భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా జహీరాబాద్‌కు చెందిన సిద్దు రావణ్ నియమితులయ్యారు. భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, జాతీయ అధ్యక్షుడు వినయ్ రతన్ సింగ్ ఆదేశాల మేరకు తనకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు సిద్దు రావణ్ తెలిపారు. తనను నమ్మి ఇంతటి బాధ్యత అప్పగించిన నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మహాపురుషుల ఆశయాలే మార్గదర్శకం:

జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కాన్షీరాం తదితర మహనీయుల ఆశయాల సాధన కోసం భీమ్ ఆర్మీ నిరంతరం పోరాడుతుందని సిద్దు రావణ్ పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, బహుజనుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తెలంగాణలోని బహుజన వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి వారి హక్కుల కోసం పోరాడతామని తెలిపారు. బహుజన రాజ్యాధికారమే తమ ప్రధాన లక్ష్యమని సిద్దు రావణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బహుజనుల అడ్డాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని నీలి జెండా రాష్ట్రంగా మార్చేందుకు ఉద్యమాన్ని విస్తరిస్తామని తెలిపారు. తనపై నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు. తన నియామకం తెలంగాణలో భీమ్ ఆర్మీ ఉద్యమానికి కొత్త ఊపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉచిత శిక్షణతో యువత ఉద్యోగ కలలకు తోడ్పాటు

## :: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంత్రి దనసరి అనసూయ సీతక్క






**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ములుగు**గురువారం ములుగు ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొందనున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు తగిన ప్రోత్సాహం, శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఉద్యోగ ప్రకటన వెలువడిన వెంటనే జిల్లా ఎస్పీతో చర్చించి ఉచిత శిక్షణ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. శిక్షణ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో పూర్తి సహకారం అందించిన జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. టాస్క్ సౌజన్యంతో అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు ముందుకొచ్చిన విశ్వనాథ్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను మంత్రి అభినందించారు.

పోలీస్ ఉద్యోగాల ఎంపికలో శారీరక ప్రమాణాలు కీలకమైనందున అభ్యర్థులు కష్టపడి సిద్ధమైన తర్వాత కొలతల కారణంగా అనర్హులు కాకుండా ముందుగానే పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక శారీరక కొలతలు పరిశీలించి శిక్షణకు ఎంపిక చేసిన 250 మంది అభ్యర్థులను అభినందించారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

ములుగు నియోజకవర్గ పరిధిలోని ఇతర జిల్లాలకు చెందిన యువతకు కూడా శిక్షణ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ మండలాల యువత కోసం అక్కడి కలెక్టర్, ఎస్పీతో మాట్లాడామని, ఆ జిల్లాలో కూడా శిక్షణ ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న నియోజకవర్గ పరిధిలోని ఐదు గ్రామాల యువతకు కూడా అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గతంలో ఉద్యోగ మేళా నిర్వహించామని, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విజయం సాధించే వరకు ప్రయత్నం కొనసాగించాలని, రాత పరీక్షలోనైనా, శారీరక సామర్థ్య పరీక్షల్లోనైనా ఆశించిన ఫలితం రాకపోతే నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. కుటుంబ బాధ్యతలకు సమయం కేటాయిస్తూనే చదువుకు, శారీరక సాధనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పోషకాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా సాధన చేయాలని, శిక్షణ సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తనకు లేదా డీఎస్పీకి తెలియజేయాలని సూచించారు. ఇప్పుడు కష్టపడి ఉద్యోగం సాధిస్తే భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలవగలుగుతారని తెలిపారు.

పోలీస్ ఉద్యోగానికి మార్కులు, శారీరక దృఢత్వంతోపాటు మానసిక సామర్థ్యం, క్రమశిక్షణ, మంచి ప్రవర్తన కూడా అవసరమని మంత్రి పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు తమకు రక్షణ, భరోసా లభిస్తుందనే నమ్మకంతో ఉండేలా సేవలందించాలన్నారు. అందుకు అవసరమైన మానవీయ దృక్పథాన్ని శిక్షణ దశ నుంచే పెంపొందించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు భరోసానిచ్చే పోలీస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయానికి ప్రతిభతోపాటు నిరంతర సాధన, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. అభ్యర్థులు తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పూర్తి స్థాయిలో కృషి చేయాలని సూచించారు. ప్రతిరోజూ తమ అభ్యసన పురోగతిని పరిశీలించుకుంటూ, నిరుత్సాహాన్ని అధిగమించి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. గత పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను పరిశీలించి, వాటికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా సాధన చేయాలని, చదివిన అంశాలను పునశ్చరణ చేయాలని సూచించారు. ఉద్యోగం సాధించిన తర్వాత కూడా ఇదే క్రమశిక్షణ, నిలకడను కొనసాగించాలని, అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గత రెండు రోజులుగా జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజాపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మండలాల వారీగా ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ, అభివృద్ధి పనుల ప్రారంభం, విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల అందజేత వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే మారుమూల ప్రాంతాల నిరుద్యోగ యువత పోలీస్ ఉద్యోగాలు సాధించేందుకు ప్రత్యేకంగా ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినట్లు వివరించారు. పట్టణాలకు వెళ్లి అధిక మొత్తంలో ఖర్చు చేసి శిక్షణ పొందలేని పేద యువతకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ, స్థానిక పోలీస్ అధికారుల సహకారంతో పోలీస్ శాఖ నిబంధనల ప్రకారం 300 మంది అభ్యర్థుల శారీరక కొలతలను పరిశీలించగా, 250 మంది శిక్షణకు ఎంపికైనట్లు వెల్లడించారు. అభ్యర్థులకు అధ్యయన సామగ్రితోపాటు రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలకు అవసరమైన శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులను రెండు బృందాలుగా విభజించి శిక్షణ ఇస్తామని, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి, స్థానికంగా వసతి లేని వారికి వసతి సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు. అందిస్తున్న శిక్షణకు అభ్యర్థుల సొంత సాధన, కృషి తోడైతే విజయాన్ని అందుకోగలుగుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించి కుటుంబాలకు అండగా నిలవడంతోపాటు ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ములుగు సీఐ, పసర సీఐ, పోలీస్ సిబ్బంది, అభ్యర్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై మాజీ ఎమ్మెల్యే సండ్ర సమర శంఖం

### కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కల్లూరులో బీఆర్ఎస్ రైతు గర్జన

### 400 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ.

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్03:**కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతులకు చేసిందేమీ లేదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ.. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కల్లూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రైతు ర్యాలీ నిర్వహించారు. 400 ట్రాక్టర్లతో చెన్నూరు నుంచి కల్లూరు సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా తల్లాడ, కల్లూరు ప్రాంత రైతులకు గోదావరి జలాలను పూర్తిస్థాయిలో అందించాలనిలి డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అవసరమైతే ఇరిగేషన్ కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.





యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని, చివరకు చెప్పులు, ఆధార్ కార్డులు లైన్లో పెట్టుకునే దుస్థితి ఏర్పడిందని సండ్ర విమర్శించారు. యూరియా కోసం యాప్ విధానం తీసుకొచ్చి రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు, రైతుబీమా, సీతారామ ప్రాజెక్టు వంటి కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమని సండ్ర పేర్కొన్నారు. కల్లూరు ప్రాంత రైతాంగానికి సాగునీరు అందుతున్నదంటే అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, కృషి ఫలితమేనని అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలు 1000 రోజులు పూర్తయినా ఎందుకు అమలు చేయలేదని సండ్ర ప్రశ్నించారు. రైతులు, మహిళలు, ఉద్యోగులు, పేదలు సహా ఏ వర్గం కూడా కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా లేదని విమర్శించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని సండ్ర హెచ్చరించారు. ప్రజలు, రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, సీతారామ ప్రాజెక్టు గోదావరి జలాల కోసం అవసరమైతే ఇరిగేషన్ కార్యాలయాలను ముట్టడిస్తామని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుక

### కాంగ్రెస్ ప్రజా పాలనకు వెయ్యి రోజుల పూర్తి

### హాజరైన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా సుధాకర్

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 3:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను ప్రారంభించి 1000 రోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నాడు ఘనంగా వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనకు ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళలు యువతకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్కార్ కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలన వెయ్యి రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ప్రతిష్ఠాత్మక తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం అందుకున్న గవర్నర్ సంయుక్త కార్యదర్శి




హైదరాబాద్, సెప్టెంబర్ 3, 2026:ప్రముఖ కవి, తెలంగాణ గవర్నర్ సంయుక్త కార్యదర్శి, సీనియర్ గ్రూప్-1 అధికారి శశికిరణ్ కొమాండూర్ రచించిన పద్య మహాకావ్యం 'శ్రీమద్రామాయణం' ప్రతిష్ఠాత్మక 2024 సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారాన్ని అందుకుంది. హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం డా. ఎన్.టి.ఆర్. కళాభవన్‌లో గురువారం నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ డా. నందిని సిధారెడ్డి శ్రీ శశికిరణ్ కొమాండూర్‌కు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మరో తొమ్మిది మంది ఉత్తమ రచయితలకు కూడా సాహితీ పురస్కారాలను అందజేశారు.రామాయణ ఇతివృత్తాన్ని పద్య మహాకావ్యంగా మలిచిన లి'శ్రీమద్రామాయణం'లికు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం తెలుగు సాహిత్య రంగంలో విశేష గుర్తింపుగా నిలిచింది.

# ప్రజల మధ్యకు ఎమ్మెల్యే రాగమయి..

# మార్నింగ్ వాక్‌తో వార్డు సమస్యలపై ఆరా!





**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కల్పతరు రోడ్‌లో గురువారం ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహించారు.

మార్నింగ్ వాక్‌లో భాగంగా వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే.. స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ తదితర అంశాలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

ప్రజలు చెప్పిన సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే రాగమయి.. అక్కడికక్కడే సంబంధిత అధికారులకు వివరించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను కార్యాలయాలకు పరిమితం కాకుండా నేరుగా వారి వద్దకే వెళ్లి తెలుసుకోవాలనే ఉద్దేశంతో మార్నింగ్ వాక్ కొనసాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, 16వ వార్డు కౌన్సిలర్ జోన్నలగడ్డ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు విరివాడ అపర్ణ, ఉప్పు నాగమణి, దూదిపాళ్ల రాంబాబు, జగన్నాదం శ్రీను, కాంగ్రెస్ నాయకులు బొంతు వేణు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషాతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజల మధ్యకు వెళ్లి.. సమస్యలను తెలుసుకుని.. అధికారులతో పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా ఎమ్మెల్యే రాగమయి మార్నింగ్ వాక్ కొనసాగించారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై స్టే ఎత్తివేత!:

### హైకోర్టు డివిజన్ బెంచ్ సంచలన తీర్పు

### ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించిన ఏజి,

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా** :తెలంగాణ ప్రభుత్వశీ ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకాలైన 'కల్యాణలక్ష్మి', 'షాదీముబారక్' అమలుపై విధించిన మధ్యంతర స్టేను తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ పూర్తిగా ఎత్తివేసింది, ఈ పథకాల రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ విజయ్ గోపాల్ అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై గత ఆగస్టు 12న హైకోర్టు సింగిల్ జడ్జి (జస్టిస్ శ్రవణ్ కుమార్) స్టే విధిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు, సింగిల్ జడ్జి ఇచ్చిన ఆ ఆదేశాలను సవాల్ చేస్తూ రేవంత్ రెడ్డి, ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేయగా, ప్రధాన న్యాయమూర్తి (సీజె ) ధర్మాసనం అత్యవసర విచారణ చేపట్టి ఈ కీలక నిర్ణయంతీసుకుంది.ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించిన ఏజీ విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏ జి ) సుదర్శన్ రెడ్డి,బలమైన వాదనలు వినిపించారు. "కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు 2014 నుంచి నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. వీటి ద్వారా లక్షలాది నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందుతోంది. సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టే కారణంగా వేలాది మంది పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పథకాలతో పిటిషనర్‌కు ఎలాంటి వ్యక్తిగత నష్టం లేదు, అలాగే ఆయన ఈ పథకాల లబ్ధిదారుడు కూడా కాదు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేసిన ఈ పిటిషన్‌కు విచారణార్హతే లేదు" అని ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. షాదీముబారక్ వంటి పథకాలను గతంలో సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తుచేశారు




# రావులపల్లి ఎస్ ఐ ఆర్ సర్వేలో భాగంగా

# ఎంపీడీవో పాల్గొన్నారు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 3 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో జరిగిన ఎస్ ఐ ఆర్, ప్రక్రియలో భాగంగా కొందరికి నోటీసులు రావడం జరిగింది అందుకని మర్పల్లి ఎంపీడీవోమేడం గ్రామ సభకు రావడం జరిగింది గ్రామ సభ లో గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు యువకులు హాజరు కావడంజరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ నాద్రీగ శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కనకారావు,, ఉప సర్పంచ్ గ్రామ సెక్రెటరీసర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు మా గ్రామ ప్రజల ఏ ఒక్కరి పేరు నమోదు కాకపోవడం మేము అంగీకరించము పూర్తిస్థాయిలో అధికారులు ప్రతి ఒక్కరి పేర్లు నమోదు చేసి ఎస్ ఐ ఆర్ 100% పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు

# మహిళా సర్పంచులకు హైదరాబాద్ లో 3 రోజుల ప్రత్యేక శిక్షణ పూర్తి

## ములుగు జిల్లా నుండి ముగ్గురు సర్పంచుల హాజరు



**ములుగు: జిల్లా ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 03 ములుగు** మహిళా సర్పంచుల పాలనా సామర్థ్యాన్ని పెంపొందించి, గ్రామాభివృద్ధికి కొత్త దిశ చూపే లక్ష్యంతో హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (డా మార్హెడ్) ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది.

ఈ శిక్షణా కార్యక్రమంలో ములుగు జిల్లాకు చెందిన ముగ్గురు మహిళా సర్పంచులు పాల్గొని శిక్షణ పొందడం విశేషం.

హాజరైన సర్పంచులు:

1. పీరీల స్వప్న – తుపాకులగూడెం గ్రామ పంచాయతీ
2. తాటి సరస్వతి – వెంకటాపురం గ్రామ పంచాయతీ
3. ఈసం సునీత – రాయనిగూడెం గ్రామ పంచాయతీ

గ్రామ పాలన, నిధుల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు మరియు నాయకత్వ లక్షణాలపై వారికి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చినట్లు సమాచారం. శిక్షణ అనంతరం తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచులు తెలిపారు.

# న్యూలిటిల్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణుని జన్మదిన వేడుక.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ.



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం ఆగస్టు 3:** ఖమ్మం జిల్లా వైరా పట్టణ పరిధిలోని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల నందు గురువారం శ్రీకృష్ణుడి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా.పి.భూమేష్ రావు పాల్గొన్నారు. అనంతరం భూమేష్ రావు మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు యొక్క 8వ అవతారమే శ్రీ కృష్ణుడని, శ్రీకృష్ణుని యొక్క జన్మదినము రోజున శ్రీ కృష్ణాష్టమి పండుగను నిర్వహించుకుంటున్నామని మాట్లాడుతూ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ,అన్న గీతోపదేశంతో మానవాళికి దిశ, నిర్దేశం చేశారని, మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి అని, ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇటువంటి పండుగలను నిర్వహించుకోవడం భావి తరాల వారికి మన సంస్కృతి సాంప్రదాయాలను అందించడంలో న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల ముందుంటున్నది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా, పి.భూమేష్ రావు, ప్రిన్సిపాల్ షాజీ మ్యాథ్యూ, ఎ.ఓ. నరసింహరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు

# శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 3** జమ్మికుంట పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి జన్మాష్టమి వేడుకలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ కె ఎస్ బెన్ని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు కేరళ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు సాంస్కృతి సాహిత్యాల పట్ల సాంస్కృతి పట్ల అవగాహన కల్పించడంలో కేరళ పాఠశాల యజమాన్యం విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తీరుపాట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం మొత్తం పాఠశాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది చిన్నారుల శ్రీకృష్ణ గోపికల వేషాధారణతో అలంకరింప చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలలు పాల్గొన్నారు.







Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com